జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



రంగారెడ్డి | బుధవారం 5 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రోడ్ల నాణ్యతా ప్రమాణాలు
# తగ్గకూడదు

- పల్లెల రోడ్లకు కేంద్రం నుంచి రూ. 2 వేల కోట్లు
- నిర్మాణ దశ నుంచే నాణ్యతపై తనిఖీలు
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి
- ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి



**అమరావతి**

రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చింది. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి నిధులు సమకూరాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతత్వంలో వీటిని సద్వియోగం - మిగతా3లో



## రూ. 1000 కోట్లతో
# ఆదరణ పథకం

- కుల వృత్తిదారులకు శాశ్వత ఉపాధి
- కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల గౌరవాన్ని పెంపొందిస్తాం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి**

పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులు నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కార్పొరేషన్ చైర్మన్లకు నిధులు, విధులతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో ఆత్మీయ సమావేశాల సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో మంగళవారం ఏడు కార్పొరేషన్ చైర్మన్లతోనూ, డైరెక్టర్లతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా తమ కుల వత్తులకు ఏవిధమైన పరికరాలు కావాలో..? ఆయా కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు రాజకీయ, - మిగతా3లో



## పరిశోధనల పరంపరలో భారత్ సరికొత్త శకం

- దేశంలో పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కోసం రూ.1 లక్ష కోట్లతో ప్రత్యేక మూలనిధి
- ప్రధానంగా ప్రైవేట్ రంగం పెట్టుబడులు, భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ నిధి ముఖ్య ఉద్దేశం
- పరిశోధనలపై పెట్టుబడి పెరిగినప్పుడు అది నేరుగా మానవ వనరుల అభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రభావాన్ని చూపుతుంది.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం

- గూడ్స్ రైలును ఢీకొట్టిన కోర్బా ప్యాసింజర్..
- 10 మంది దుర్మరణం
- క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం



## లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు

- కేంద్రమంత్రి అమిత్ షా
- మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోంది
- ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుంది
- ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుంది కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు

## జగనన్న ఉన్నాడనే
# ధీమా ఉండేది

- తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి
- కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ
- కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది
- ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుంది
- కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్



**అమరావతి**

వ్యవసాయం దండగ అన్న సీఎం చంద్రబాబు అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 18 నెలల్లో దాదాపు 16 ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని, దాంతో రైతులకు నష్టం కలుగుతోందని, అయినా ఏ ఒక్క రైతును ఆదుకున్న దాఖలా లేదని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మొక్కుబడిగా చాలా తక్కువగా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా రద్దు, ఇన్‌పుట్ సబ్సిడీ రద్దు, పంటలకు లేని కనీస మద్దతు ధర, రైతులకు తగిన యూరియా కూడా సరఫరా చేయకపోవడం, చివరకు పంటలు కూడా కొనేవారు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు తుపాన్‌లో నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని, రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ నిలుస్తుందని వైఎస్ జగన్ ప్రకటించారు. మోంథా తుపాన్ వల్ల నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులను పరామర్శించేందుకు వైఎస్ జగన్ కృష్ణా జిల్లా పెనమలూరు, పెడన, - మిగతా3లో



## యువత 'రీల్స్'లో బిజీగా ఉండాలని మోదీ కోరుకుంటున్నారు

- సీఎం నీతీశ్ కుమార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారు
- అన్ని ఉపాధి అవకాశాలను నాశనం చేస్తున్నారు
- "సామాజిక మాధ్యమాలు, రీల్స్ చేయడం వంటివాటికి యువత బానిస కావాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు
- ఈ ఎన్నికల్లో ఎన్డీయే గెలవదని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాకు తెలుసు
- రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీలు సర్వసాధారణంగా మారాయి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## కొత్తగా 8 నవజాత శిశు
# సంరక్షణ కేంద్రాలు




- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- ఒక్కో ఎస్ఎన్‌సియు ఏర్పాటుకు రూ.60 లక్షలు అవసరం కాగా, 8 ఎస్ఎన్‌సియులకు గాను మొత్తం రూ.4.80 కోట్లు ఖర్చవుతుంది
- ఒక్కో ఎస్ఎన్‌సియుకు నెలకు రూ. 8.91 లక్షలు చొప్పున 8 ఎస్ఎన్‌సియుల నిర్వహణకు దాదాపు రూ.1.07 కోట్లు ఖర్చవుతుంది

**అమరావతి**

రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో అప్పుడే పుట్టిన బిడ్డల కోసం అదనంగా మరో 8 ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు నెలకొల్పనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటి ద్వారా అదనంగా 80 పడకలు (వార్మర్స్) అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఒక్కో ఎస్ఎన్‌సియు ఏర్పాటుకు రూ.60 లక్షలు అవసరం కాగా, 8 ఎస్ఎన్‌సియులకు గాను మొత్తం రూ.4.80 కోట్లు ఖర్చవుతుందన్నారు. అలాగే ఒక్కో ఎస్ఎన్‌సియుకు నెలకు రూ. 8.91 లక్షలు చొప్పున 8 ఎస్ఎన్‌సియుల నిర్వహణకు దాదాపు రూ.1.07 కోట్లు ఖర్చవుతుందని - మిగతా3లో

# మద్దతు ధర పై ప్రత్తి కొనుగోలు








(ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 04 వెల్దుర్తి వెల్దుర్తి గ్రామములోని రైతు తెలుగు ప్రభసేవా కేంద్రములో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది మండలములోని ప్రత్తి రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి మద్దతు ధర రూ 8110=00 కొరకు నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగిందిరైతులు ప్రత్తికి మద్దతు ధర పొందాలంటే మొదటగా సీఎం యాప్ నందు ప్రత్తి పంటను నమోదు చేసుకొని తరువాత ఆపై కపాస్ కిసాన్ యాపు నందు తేది స్లాట్ ను నమోదు చేసుకొనవలసి ఉంటుంది సీసీఐ వారు మొదటి విడతగా 6 క్వింటాలు ఎకరానికి చొప్పున రెండో విడతలో 4 క్వింటాలు ఎకరాకి చొప్పున మద్దతు ధరపై కొనుగోలు చేస్తారురైతులు ప్రత్తిని 8% నుండి నుండి 12% ఉండేలా చూసుకొని బాగా ఆరిన మరియు పొడిగా ఉన్న పత్తిని మీకు కేటాయించిన తేదీలలో జర్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లాలని తెలియజేయడం జరిగింద ఎన్ ఎఫ్ ఎస్ ఎం పథకం కింద రైతులకు రాయితీపై పురుగుమందులను పంపిణీ చేయడం జరిగింది హాజరైన అధికారులు శ్రీ ఏ మోహన్ విజయ్ కుమార్ ఏ డి ఏ పత్తికొండ ఆర్ అక్బర్ భాష గారు మండల వ్యవసాయ అధికారి వెల్దుర్తి రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## అభరణాల ఎగుమతులకు ట్రంప్ దెబ్బ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అభరణాలు, రత్నాల ఎగుమతులు భారీగా దెబ్బతిన్నాయి. భారత అభరణాలు, రత్నాలపై ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లతో గడిచిన సెప్టెంబర్‌లో విలువైన రత్నాలు, ముత్యాలు, విలువైన రంగురాళ్ల ఎగుమతులు 76.7 శాతం క్షీణించాయి. బంగారం, ఇతర విలువైన లోహాల ఆభరణాల ఎగుమతులు 71.1 శాతం పడిపోయాయి. ఈ ఏడాది మే-సెప్టెంబర్ కాలంలో 58 శాతం క్షీణించి 202..8 మిలియన్లకు పతనమయ్యాయి. గతేడాది ఇదే కాలంలో వీటి ఎగుమ తులు 500.2 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ట్రంప్ అధిక సుంకాల కారణంగా యుఎస్ కొనుగోలు దారులు ఇప్పుడు థారులాండ్, వియత్నాం, చైనా వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ దేశాలు 20-30 శాతం మధ్య తక్కువ సుంకాలను కలిగి ఉన్నాయి.

## అనిల్ అంబానీ రూ.3 వేల కోట్ల ఆస్తులు అటాచ్

రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన రూ.3వేల కోట్ల పైగా విలువైన ఆస్తులను ఎన్ ఫోర్స్ డైరెక్టరేట్ (ఇడి) అటాచ్ చేసింది. అటాచ్ చేసిన ఆస్తుల లిస్టులో ఆయన ఇంటితో పాటు పలు కమెర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి. ఈ మేరకు ఇడి అధికారిక వర్గాలు సోమవారం పలు వివరాలను వెల్లడించాయి. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న ఆయన వాటిని వ్యాపారం కోసం ఉపయోగించకుండా మనీలాండరింగ్ ద్వారా వేరే ఖాతాలకు మళ్లించిన కేసులో ఇడి ఈ నిర్ణయం తీసుకుంది. అటాచ్ చేసిన అస్తుల్లో అనిల్ అంబానీకి చెందిన ముంబయిలోని ఆయన నివాసం, గ్రూప్ సంస్థల యాజమాన్యంలోని ఇతర నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి తాత్కాలిక ఉత్తర్వులను ఇడి జారీ చేసింది. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సిబిఐ తొలుత దర్యాప్తు చేపట్టింది. ఆ సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు




## కామ్రేడ్ బాబురావుకి ఘన నివాళి.



**పోదూరు, నవంబర్ 4,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కార్మిక పోరాట యోధుడు, కార్మిక ఐక్యతకు విశేష కృషి చేసిన కామ్రేడ్ చింతకాయల బాబురావు కు ఆశా వర్కర్లు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం సిద్ధాంతం పిహెచ్సి ఆశా వర్కర్లు సంతాప సమావేశం లో సిఐటియు జిల్లా నాయకులు, కెవిఎస్ జిల్లా నాయకుడు కప్పల రత్నరాజు మాట్లాడుతూ ఆయన ఒక అసాధారణ కార్మిక నాయకుడు, ప్రజా ఉద్యమాల పోరాటయోధుడు. తాడేపల్లిగూడెం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సిఐటియూ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా 35 సంవత్సరాల పాటు పనిచేసి, రైస్ మిల్, హమాలీ, భవన నిర్మాణ, స్కీం ఉద్యోగులు (అంగన్వాడి, ఆశా, మిడ్ డే మీల్స్) వంటి వివిధ సంఘాల నిర్మాణంలో, పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు. 1981-82 నుంచి పూర్తి సమయ కార్యకర్తగా మారి, సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా (1991 నుంచి), అఖిల భారత కౌన్సిల్ సభ్యుడిగా (1994 నుంచి) ఎదిగారు. జిల్లా విభజన తర్వాత ఏలూరు, భీమవరం కేంద్రాల్లో కొనసాగారు. ఆయన పోలీసు కాల్పులు, అరెస్టులు, కేసులు ఎదుర్కొని, యువకార్యకర్తల అభివృద్ధికి, సంఘాల బలోపేతానికి అంకితమైన వ్యక్తి. జిల్లా స్థాయిలో ప్రధాన నాయకుడు, రాష్ట్ర/జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వెటరన్ లేబర్ లీడర్. ఆయన మరణం కార్మిక ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ లీడర్ కంకిపాటి లక్ష్మీకుమారి, టి. గౌరీ, వి రాజేశ్వరి, పలువురు పాల్గొన్నారు.

## 45 మందికి సీఎం సహాయ నిధి రూ.17,69,739 నగదు విలువగల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పోదూరు, నవంబర్ 4,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట నియోజకవర్గంలో దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 45 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 17,69,739 నగదు విలువ గల చెక్కులను కొమ్ముచిక్కాల ఆఫీసు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలేవి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్




**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు పట్టణం లోని సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ పట్టణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి కేవలం 10 హాస్పిటలలకి మాత్రమే అనుమతులు ఉన్నాయని, మిగతా ఏ ఒక్క హాస్పిటల్ కి కూడా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పిటలతో పాటు కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి లు పదుల సంఖ్యలో హాస్పిటల్లు నడుపుతున్నప్పటికీ కేవలం కొన్ని హాస్పిటల్లకు మాత్రమే జిల్లా వైద్యశాఖ నుండి అనుమతులు ఉన్నప్పటికీ అన్నీ తెలిసిన జిల్లా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అని ఆయన ప్రశ్నించారు. ప్రతి హాస్పిటల్లో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెస్టులకు సంబంధించి ఏ టెస్టుకు ఎంత డబ్బులు తీసుకుంటున్నారో నోటీస్ బోర్డులు పెట్టాల్సి ఉన్న ఏ ఒక్క హాస్పిటల్లో కూడా పెట్టడం లేదని టెస్టులకు ఇష్టానుసారంగా రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా హాస్పిటల్లో ఓపి 200/- తీసుకుంటు ఉండటంతో సాధారణ పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి రావాలంటేనే భయపడేలా ప్రైవేట్ హాస్పిటల్ల యాజమాన్యం మందుల పేరుతో, టెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. హాస్పిటల్ కి వచ్చే పేషంట్ల పట్ల హాస్పిటల్ సిబ్బంది గౌరవంగా నడుచుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతూ పేషెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలో కేవలం 10 ప్రైవేటు హాస్పిటల్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు కు మాత్రమే అనుమతులు ఉన్నాయని మిగతా అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్, కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి సెంటర్లు, ల్యాబ్లు, మెడికల్ స్టోర్లపై జిల్లా వైద్యశాఖ అధికారులు మరియు డ్రగ్ కంట్రోల్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని హాస్పిటల్లను, మెడికల్ స్టోర్ లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికుంట్ల శ్రీను, ఏరియా నాయకులు రామకృష్ణ, బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్, తిమోతి లు పాల్గొన్నారు.

# జగనన్న ఉన్నాడనే ధీమా ఉండేది

-మొదటిపేజీ తరువాయి

పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాలలో పర్యటించారు. తాడేపల్లి నుంచి బయలుదేరిన ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మరోవైపు ప్రతిచోటా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా రోప్‌పార్టీలు, బారికేడ్లు ఛేదించుకుని జనం, అభిమానులు తరలిరాగా, రైతులు తమ గోడు చెప్పుకున్నారు.

**కాళ్లకు చెప్పులు కూడా లేకుండా.. పొలాల్లోకి:**

కాళ్లకు చెప్పులు కూడా లేకుండా, పంట పొలాల్లోకి దిగిన వైఎస్ జగన్ , రైతులతో మమేకం అయ్యారు. తుపాన్‌లో నష్టపోయిన పంటలను స్వయంగా చూశారు. రైతులతో మాట్లాడి వారి బాధలు ఆరా తీశారు. వారి ప్రతి కష్టాన్ని, ఇబ్బందిని సావధానంగా విన్నారు. వారికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. చివరగా పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, ఆకుమర్రులాకు వద్ద రైతులను కలుసుకున్న ఆయన, వారి బాధలు, కష్టాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..:

**వరసగా నష్టాలు. అయినా అందని సాయం:**

మొంథా తుపాన్ దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఇటు గోదావరి జిల్లాల నుంచి శ్రీకాకుళం, అటు రాయలసీమలో కర్నూలు జిల్లా వరకు తుపాన్ ప్రభావం చూపింది. దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట నష్టం జరిగింది. కారణం ఏమిటంటే, ఇప్పుడు నష్టపోయిన పంటల్లో దాదాపు 11 లక్షల ఎకరాల్లో వరి పంట ఉంది. అది పొట్టకొచ్చే దశలో ఉంది. అంటే గింజలు తయారయ్యే పరిస్థితి. ఈదురుగాలులు, భారీ వర్షాలతో చాలా నష్టం సంభవించింది. ఇంకా పత్తి, మొక్కజొన్న, బొప్పాయి మరో దాదాపు 4 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 16 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి, రైతులు నష్టపోయారు. ఈ 18 నెలల్లో 16 సార్లు అలా రైతులు ఇబ్బంది పడ్డారు. మరి ఏ ఒక్క రైతుకు అయినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా? ఇన్సూరెన్స్ డబ్బు అందిందా? పెట్టుబడి సాయం మొత్తం చేశారా? అంటే అదీ లేదు. రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారు. ఇన్ని ఇబ్బందులు పడి, నష్టం జరిగినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. అదే మా ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా పక్కాగా అమలు చేశాం. దీంతో ఏ రైతు ఇబ్బంది పడలేదు. అప్పుడు మూడు ఎకరాలున్న రైతులకు దాదాపు రూ.70 వేల పరిహారం అందింది. అదే ఇప్పుడు చివరకు ఇప్పుడు యూరియా కూడా బ్లాక్‌లో కొనాల్సి వచ్చింది. బస్తా యూరియా దాదాపు రూ.600కు కొనాల్సి వచ్చింది. ఇంకా ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. ధాన్యం కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) రూ.1750 ఉంటే రైతుకు రూ.1300 కూడా రావడం రాలేదు. ఏ ఒక్క పంటకూ కనీస గిట్టుబాటు ధర రాలేదు.

**నాడు జగనన్న ఉన్నాడన్న భరోసా:**

అందుకే అందరూ మా ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారు. నాడు ఏం జరిగినా రైతులు ఆందోళన చెందలేదు. జగనన్న ఉన్నాడు. ఆదుకుంటాడు అన్న భరోసా ఉండేది. ఉచిత పంటల బీమా ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా వస్తుంది. ఏటా సీజన్ ఆరంభంలో పెట్టుబడి సాయం చేస్తాడు. అలా ఏటా రూ.13,500 తప్పనిసరిగా ఇస్తాడు అన్న నమ్మకం రైతుల్లో ఉండేది. అలా వారిలో ఒక భరోసా ఉండేది. రైతులను చేయి పట్టి ఆర్బీకేలు నడిపించేవి. ప్రతి ఎకరా ఈ%-%క్రాప్ జరిగేది. ఆర్బీకేల్లో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ ఉండేవారు. వారు పక్కాగా ఈ%-%క్రాప్ నమోదు చేసే వారు. దాంతో ఏ పంటకు, ఏ ఇబ్బంది వచ్చినా, ఈ%-%క్రాప్ ఉంది కాబట్టి ప్రభుత్వం తోడుగా నిలబడేది. ఆర్బీకేలు జోక్యం చేసుకుని పంటలు కొనుగోలు చేసేవి. తద్వారా రైతులకు కనీస మద్దతు ధర వచ్చేది. ఎక్కడైనా ధరలు తగ్గితే, ఆర్బీకేల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ జిల్లా జేసీకి సమాచారం ఇస్తే, వారు వెంటనే జోక్యం చేసుకుని, మార్కెట్‌లో పంటలు కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడేవారు. సీఎం%-%యాప్ ద్వారా ప్రతి రైతుకు ఆర్బీకేల్లో ఆసరగా నిల్చేవాళ్లం. దాదాపు రూ.7800 కోట్లు ఖర్చు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాం. అందుకోసం ఏటా రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. ప్రతి ఎకరా ఈ%-%క్రాప్ చేసి, ఉచిత పంటల బీమా ఇచ్చాం. 70 లక్షల ఎకరాలకు ఉచిత పంటల బీమా అమలు చేయడంతో, ఆ బీమా పరిధిలో ఏకంగా 85 లక్షల మంది రైతులు ఉండేవారు. ఉచిత పంటల బీమా వల్ల దాదాపు రూ.7800 కోట్ల పరిహారం రైతులకు అందింది. అదే ఇప్పుడు చంద్రబాబు పాలనలో కేవలం 19 లక్షల మంది రైతులకు, 19 లక్షల ఎకరాలకు మాత్రమే పంటల బీమా ఉంది. మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి? వారికి పంటల బీమా లేదు. మరి వారి పరిస్థితి ఏమిటి?. వారందరికీ ఏ విధంగా న్యాయం చేస్తారు?.

**ఒక్క రోజులో ఎన్యుమరేషన్. ఎలా సాధ్యం?:**

ఈరోజు ఈ రైతు ఒకే విషయం చెప్పాడు. ఎక్కడా, ఏ రైతు వద్దకు, ఏ పొలం వద్దకు ఎవరూ ఎన్యుమరేషన్ కోసం రాలేదు. ఇంకా ఇక్కడ ఒక దారుణ అంశం ఏమిటంటే..

(అంటూ ఆ ఆర్డర్ కాపీ చూపారు). ఇది అక్టోబరు 30న కృష్ణా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్. ఎన్యుమరేషన్, సోషల్ ఆడిటింగ్ ఆ మర్నాటికల్లా (అంటే అక్టోబరు 31. కేవలం ఒకే ఒక్క రోజు) పూర్తి కావాలని అందులో ఆదేశించారు. అక్కడ ఇంకో పేరాలో ఏం రాశారంటే.. అక్టోబరు 31 నాటికి అవి కచ్చితంగా పూర్తి చేయాలి. ఆ పని చేయకపోతే, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారట. ఆ తర్వాత రైతులు కనీసం దరఖాస్తు కూడా చేయడానికి వీలు లేదు. ఆ వివరాలు నవంబరు 1నాటికి కలెక్టరేట్‌కు చేరాలట.

ఇది ఎంత దారుణం. కేవలం ఒకే ఒక రోజులో పంట నష్టాన్ని ఎలా అంచనా వేస్తారు? అది సాధ్యమేనా? ఈదురుగాలులు, వర్షాలతో పంట నష్టం ఎలా జరిగింది? సుంకు విరిగిపోయిందా? పంట ఎలా ఉంది? సుంకు విరిగిపోతే, గింజ పాలు పోసుకోదు. ఎన్యుమరేషన్ చేసే వాళ్లు పొలంలోకి దిగి చూస్తేనే తెలుస్తుంది. కానీ, ఇక్కడ ఎక్కడా ఎవరూ రాలేదు. పొలంలోకి రాలేదు. అయినా ఎన్యుమరేషన్ జరిగిందని చెబుతున్నారు.

**ఇంకో దారుణం.. ఒకటి తీసుకుంటే మరొకటి కట్:**

ఈ పత్రాలు సమర్పించిన వారు, అక్టోబరు 31 నాడు పత్రాలు, డాక్యుమెంట్లు తెచ్చిన వారికే పరిహారం ఇస్తారట. అంటే ఇప్పుడు ఆ పని చేసిన రైతుల ధాన్యాన్ని, ఆ తర్వాత కొనుగోలు చేయబోమని చెప్పారు. అంటే ఇన్‌పుట్ సబ్సిడీ, పరిహారం కోరిన రైతుల ధాన్యం కొనుగోలు చేయబోమని చెబుతున్నారు. కనీస మానవత్వం చూపాలి. పంట నష్టం జరిగితే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. పరిహారం ఇవ్వాలి. పంటలు కూడా కొనుగోలు చేయాలి. కానీ, ఇక్కడ ఒకటి ఇస్తే, మరొకటి ఇవ్వబోమంటున్నారు. అంటే ఎంత నిర్దయగా ఉన్నారు. ఈ ప్రభుత్వం ఈ%-%క్రాప్‌కు పూర్తిగా ఎగనామం పెట్టింది. ఈ%-%క్రాప్ చేస్తే, ఇలాంటి విపత్కర పరిస్థితిలో శ్రీరామరక్షగా నిలుస్తుంది.

**తూతూ మంత్రంగా ఈ%-%క్రాప్.. అందులోనూ అవినీతికి బీజం:**

అసలు ఈ%-%క్రాప్ అంటే. రైతులను పొలాల్లో నిలిపి ఫోటో తీయాలి. కానీ, ఇప్పుడు ఈ%-%క్రాప్ పేరుకే చేస్తున్నారు. ఇంకా వాస్తవ పంటలకు మించి ఈ%-%క్రాప్ చూపుతున్నారు. టీడీపీ వారికి ఏకంగా ఉన్న భూమి కన్నా, ఎక్కువ పంట వేశారని చూపుతున్నారు. అలా పర్చూరులో 112 శాతం, జె.పంగలూరులో 114 శాతం, బల్లికరువులో 115 శాతం, వేటపాలెంలో 117 శాతం, చీరాలలో 122 శాతం. చిన్న గంజాంలో 128 శాతం ఎక్కువ చూపుతున్నారు. అంటే ఉన్న భూమి కంటే ఎక్కువగా పంటను చూపుతున్నారు. ఆ స్థాయిలో ఈ%-%క్రాప్ నీరుగార్చారు.

**కష్టాల్లో రైతులు. జల్సా టూర్లలో తండ్రీ కొడుకులు:**

ఈ ప్రభుత్వం రైతులను పూర్తిగా గాలికొదిలేసింది. ఇక్కడ ఇంత విపత్కర పరిస్థితులు ఉంటే, సీఎం ఏం చేశారు?. ఒకరోజు ఛాపర్‌లో అలా తిరిగి, మర్నాడు లండన్ వెళ్లిపోయారు. ఆయన కొడుకు ఆస్ట్రేలియాలో పర్యటించి వచ్చి, మర్నాడు క్రికెట్ మ్యాచ్ చూడడం కోసం ముంబై వెళ్లాడు. ఇది వాళ్ల వ్యవహారశైలి.

**అదే మా ప్రభుత్వంలో నేనేం చేసేవాణ్ని?:**

తుపాన్ రాగానే, అధికారులకు బాధ్యతలు అప్పగించేవాళ్లం. జిల్లాలు పెంచడం వల్ల, కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలు ఎక్కువగా వచ్చారు. ఇంకా సచివాలయాలు ఉండేవి. తుపాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే కలెక్టర్లకు నిధులు ఇచ్చే వాళ్లం. వారికి వారం, పది రోజుల టైమ్ ఇచ్చి, అన్నీ పక్కాగా చేయమనేవాళ్లం. ఆ తర్వాత నేను స్వయంగా వస్తానని చెప్పి, అలాగే పర్యటించేవాణ్ని. దాంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే, కలెక్టర్లు విస్తృతంగా పర్యటించి, ఎలాంటి తప్పిదం లేకుండా చూసేవాళ్లు. నేను ఆ వారం, పది రోజుల తర్వాత ఎప్పుడు, ఎక్కడికి వస్తానో తెలియదు కాబట్టి, అందరు కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి, అన్ని సహాయ కార్యక్రమాలు చేసేవారు. బాధితులను ఆదుకునే వారు.

**నష్టాన్ని ఎందుకు తక్కువ చూపుతున్నారు?:**

కానీ, ఈరోజు ప్రభుత్వం అనేది ఉందా? ఇదే చంద్రబాబును అడుగుతున్నాను. పంట నష్టాన్ని ఎందుకు తక్కువ చేసి చూపుతున్నారు. పంటల నష్టం చాలా జరిగిందని ఎల్లో మీడియాలోనే రాశారు. మరి పంట నష్టం లెక్కలు ఎందుకు తక్కువ చేసి చూపుతున్నారు? రైతులకు మంచి చేయకుండా ఎందుకు నష్టం చేస్తున్నారు? చంద్రబాబు, నీ తప్పిదం వల్ల రైతులకు పంటల బీమా పరిహారం రావడం లేదు. మీరు ప్రీమియమ్ కట్టి ఉంటే, వారికి పరిహారం ఉండేది. ఉచిత పంటల బీమా మీరు ఎత్తేయడం వల్ల, వారికి నష్టం జరుగుతోంది. కాబట్టి, అది ఇచ్చి మీరే ఆదుకోవాలి. రబీ నుంచైనా కచ్చితంగా ఉచిత పంటల బీమా అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ కింద కూడా తగ్గించి, తగ్గించి చివరకు రూ.600 కోట్లు బకాయి పెట్టారు. అది వెంటనే ఇవ్వాలి.

**రైతుల పక్షాన పోరాడతాం:**

రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టం. వ్యవసాయం దండగ అనేది చంద్రబాబు వైఖరి. అందుకే వారికి ఈరోజు ఇన్ని ఇబ్బందులు. రైతులు రాష్ట్రానికి వెన్నెముక. వారిని ఆదుకోవాలి. లేకపోతే మేము రైతుల పక్షాన పోరాడతాం. ఇంకా కౌలు రైతులకు కార్డులు కూడా ఇవ్వలేదు. అవి వెంటనే ఇవ్వాలి. రాష్ట్రంలో రైతులకు న్యాయం, మేలు జరిగే వరకు వారికి తోడుగా నిలుస్తామని, పోరాడతామని వైఎస్ జగన్ ప్రకటించారు.

# అప్పులతో సాగేదెలా...

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా




కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్దతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

## రోడ్ల నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు

-మొదటిపేజీ తరువాయి

చేసుకుందామన్నారు. సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుపైనా, అధికార యంత్రాంగంపైనా ఉంది. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాము. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియచేయండి. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం అవసరం. నిర్మాణం మొదలయ్యాక పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలి. నేను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తాము. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దు. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చు. పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివద్ధి పనులకు నిధులు సాధిస్తోందని అన్నారు.

## కొత్తగా 8 నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అదేవిధంగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్(పిపిపి) విధానంలో ఈ 8 ఎస్ఎన్‌సియులు నడుస్తాయి. కోనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలోని కుప్పం ఏరియా ఆసుపత్రి, అనంతపురం జిల్లా గుంతకల్ ఏరియా ఆసుపత్రి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సీహెచ్సీల్లో ఈనెలాఖరులోగా సేవలు అందుబాటులోకొస్తాయి. ఏలూరు జిల్లా నూజివీడు ఏరియా ఆసుపత్రి, నెల్లూరు జిల్లా కావలి ఏరియా ఆసుపత్రి, సత్యసాయి జిల్లా కదిరి ఏరియా ఆసుపత్రి, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రులలో కొత్త ఎస్ఎన్‌సియులు నవంబరులో అందుబాటులోకొస్తాయి. రాష్ట్రంలోని టీచింగ్, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే 62 ఎస్ఎన్‌సియులు పనిచేస్తున్నాయని, వీటిలో 28 ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతమున్న 10 వార్మర్లు గల 11 ఎస్ఎన్‌సియులు, 5 వార్మర్లు గల 23 ఎస్ఎన్‌సియులలో అత్యవసర వైద్యాన్ని అవసరమైన శిశువులకు అందిస్తున్నారు. ఈ కేంద్రాల ద్వారా నవజాత శిశువులకు అధునాతన వైద్యం అందుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఇప్పటికే అనకాపల్లి, ప్రత్తిపాడు, హిందూపురం, నంద్యాలలో నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్ని వైద్యారోగ్య శాఖ నెలకొల్పింది. అలాగే సత్తెనపల్లిలోని న్యూ బోర్న్ స్టెబిలైజేషన్ యూనిట్ ను ఎస్ఎన్‌సియుగా అప్‌గ్రేడ్ చేశారు. వీటితో పాటు అదనంగా మరో 8 ఎస్ఎన్‌సియులు ఏర్పాటుకానున్నాయి. పుట్టినప్పట్నించి 28 రోజుల వరకు ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో సేవలందిస్తారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, పచ్చకామెర్లు(నియోనేటల్ జాండిస్) వచ్చిన శిశువులు, హైపో థెర్మియా, ఎఆర్‌డియస్(శ్వాశ కోస సంబంధిత సమస్యలు), సెప్సిస్ వంటి సమస్యలు గల నవజాత శిశువులకు ఇక్కడ చికిత్స అందిస్తారు.

## రూ. 1000 కోట్లతో ఆదరణ పథకం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్యభద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేలా స్పోర్ట్స్ కిట్లతో పాటు ట్రాక్ సూట్ లు కూడా అందజేయనున్నామన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ లను ఉచితంగా అందజేసి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలపేలా కూటమి ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేసిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత వెల్లడించారు. బీసీ కులాల్లో ఉన్న చేతివత్తిదారులకు శాశ్వత ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత అభిరుచులకు అనుగుణంగా చేతి, కులవత్తులకు మేలు కలిగేలా ఆధునిక పరికరాలు అందజేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ అంశాన్ని దష్టిలో పెట్టుకుని ఏయే వత్తులకు ఏయే పరికరాలు కావాలో...? వివరాలు అందజేయాలని చైర్మన్లను, డైరెక్టర్లను కోరారు. ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించామన్నారు. ఏ వత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో నివేదిక రూపొందించామన్నారు. చైర్మన్లు, డైరెక్టర్ల నుంచి అభిప్రాయాలు సేకరించి, సీఎం చంద్రబాబుకు నివేదించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆయా కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఆయా కులాల కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంతకుమారి, రుద్రకోటి సదాశివం, చిలకలపూడి పాపారావు, మల్లెల ఈశ్వరరావు, పీవీజీ కుమార్, పాలవలస యశస్వి, నర్సింహయాదవ్, ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## మళ్లీ వేడెక్కిన రాజకీయాలు

**విజయవాడ :** వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల

# పరిశోధనల పరంపరలో భారత్ సరికొత్త శకం



పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణల రంగంలో భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కోసం రూ.1 లక్ష కోట్లతో ప్రత్యేక మూలనిధి(రిసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఫండ్-%=ణ×%)ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా ప్రైవేట్ రంగం పెట్టుబడులు, భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ నిధి ముఖ్య ఉద్దేశం. ఈ నిధి భారత్‌ను శాస్త్ర సాంకేతిక హబ్‌గా మార్చడంలో ఎలా ఉపయోగపడుతుందో, వివిధ రంగాలపై దీని ప్రభావం ఎలా ఉండబోతుందో అంచనావేద్దాం. రూ.1 లక్ష కోట్ల ఆర్‌అండ్‌డీ మూలనిధి భారత్‌ను అంతర్జాతీయ శాస్త్ర సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దడంలో కీలకమైన ఉత్ప్రేరకంగా పనిచేయనుంది. ఈ నిధి ద్వారా పరిశోధన ప్రాజెక్టులకు, ముఖ్యంగా 'హై-రిస్క్, హై-ఇంపాక్ట్' (అధిక ప్రమాదం, అధిక ప్రభావం) కలిగిన డీప్‌టెక్ స్టార్టప్‌లకు దీర్ఘకాలికంగా తక్కువ లేదా సున్నా వడ్డీకి రుణాలు లభిస్తాయి. ప్రభుత్వ సంస్థలు అందించే గ్రాంట్‌లతో పోలిస్తే ఇది ప్రైవేట్ సంస్థలకు స్థిరత్వాన్ని ఇస్తుంది.

**ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ**

ఈ నిధులను నేరుగా పరిశ్రమలకు అందించకుండా సెకండరీ లెవల్ ఫండ్ మేనేజర్‌ల వంటివి) ద్వారా మళ్లించడం వల్ల నిధుల వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. ఇది ప్రైవేట్ వెంచర్ క్యాపిటల్, ఇతర సంస్థాగత పెట్టుబడిదారులను ఆర్ అండ్ డీ రంగంలోకి మరింతగా ఆకర్షిస్తుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్(పరిశోధనను సులభతరం చేయడం) లక్ష్యంగా ఆర్థిక నియంత్రణలు, విధానాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టడం వల్ల ఆవిష్కరణలు వేగవంతమవుతాయి.

క్లీన్ ఎనర్జీ, పర్యావరణం బ్యాటరీలు, శిలాజ రహిత ఇంధనాల అభివృద్ధి. తక్కువ ధర ఎనర్జీ స్టోరేజ్ పరిష్కారాలు, గ్రీన్ హైడ్రోజన్ సాంకేతికతలు, వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారాలు.

వ్యవసాయం, ఆహార భద్రత ఆహార భద్రత నుంచి పోషక భద్రత వైపు దృష్టి మళ్లించడం. బయోఫోర్టిఫైడ్ పంటలు, తక్కువ ఖర్చుతో కూడిన సాయిల్ హెల్త్ పరిష్కారాలు, బయో ఎరువుల అభివృద్ధి.

రక్షణ, అంతరిక్ష సాంకేతికత కీలకమైన సాంకేతికతలలో స్వావలంబన (ఆత్మనిర్భరత) సాధించడం. అధునాతన రక్షణ వ్యవస్థలు, దేశీయ డ్రోన్ సాంకేతికత, ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్లు.

**మానవ వనరులు, ఉపాధిపై ప్రభావం**

పరిశోధనలపై పెట్టుబడి పెరిగినప్పుడు అది నేరుగా మానవ వనరుల అభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రభావాన్ని చూపుతుంది. ఆర్ అండ్ డీ కార్యకలాపాలు పెరగడం వల్ల సైంటిస్టులు, ఇంజినీర్లు, డేటా నిపుణులు, డీప్‌టెక్ డెవలపర్లు వంటి అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది. ఇది విదేశాలకు వెళ్లాలనుకునే భారతీయ మేధావులను దేశంలోనే నిలుపుకోవడానికి దోహదపడుతుంది. పరిశోధన ఆధారిత సంస్థలు, స్టార్టప్‌లు వృద్ధి చెందడం వల్ల ఉద్యోగుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీనివల్ల విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల మధ్య సహకారం పెరిగి ప్రామాణికమైన శిక్షణ, విద్య అందుబాటులోకి వస్తుంది. ఇటీవల (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యలో మహిళల భాగస్వామ్యం (43%తో ప్రపంచ సగటు కంటే ఎక్కువ) గణనీయంగా పెరిగింది. ఈ నిధి మహిళా శాస్త్రవేత్తలకు, ఆవిష్కర్తలకు ఉపాధి అవకాశాల పరంగా కొత్త మార్గాలను తెరిచి సమ్మిళిత ఆవిష్కరణకు తోడ్పడుతుంది. ఈ నిధి మద్దతుతో డీప్‌టెక్ స్టార్టప్‌లు వేగంగా వృద్ధి చెందుతాయి. తద్వారా పరోక్షంగా సేల్స్, మార్కెటింగ్, తయారీ రంగాల్లోనూ వేలాది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి.

## మల్టీప్లెక్స్ టికెట్ ధరలపై సుప్రీంకోర్టు ఆందోళన..

# ధరలు తగ్గించకపోతే థియేటర్లు ఖాళీ



దేశంలోని మల్టీప్లెక్స్‌లలో సినిమా టికెట్ ధరలతో పాటు, పాప్‌కార్న్ ఇతర పానీయాల ధరలు ఎక్కువ ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సినిమా టికెట్, పాప్‌కార్న్ ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయించాలని లేదంటే ప్రేక్షకులు సినిమా హాళ్లకు రావడం మానేసి ఓటీటీలకి మొగ్గు చూపుతారని అప్పుడు థియేటర్లు ఖాళీగా ఉంటాయని ధర్మాసనం హెచ్చరించింది. కర్ణాటక ప్రభుత్వం మల్టీప్లెక్స్ టికెట్ ధరలను రూ. 200లకు పరిమితం చేస్తూ ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై నేడు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనం దీనిపై స్పందిస్తూ "మీరు వాటర్ బాటిల్‌కు రూ. 100, కాఫీకి రూ. 700 వసూలు చేస్తున్నారు. ధరలను తగ్గించి, ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చేస్తే పరిశ్రమ బాగుపడుతుంది. లేకపోతే ప్రేక్షకులు రాక సినిమా హాళ్లు ఖాళీగా మిగిలిపోతాయి" అని ధర్మాసనం వెల్లడించింది. అదే సమయంలో జస్టిస్ నాథ్ మాట్లాడుతూ.. సినిమా బిజినెస్ ఇప్పటికే పడిపోతోంది. ప్రజలు వచ్చి ఆనంద పడేలా మరింత రీజనబుల్‌గా ధరలు ఉండాలి. లేకపోతే థియేటర్లు ఖాళీ అయిపోతాయి అని అన్నారు. టికెట్ ధర రూ. 200 ఉండాలనే హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాన్ని తాము సమర్థిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే దీనిపై పిటిషనర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తూ%రా% ధరలను నిర్ణయించడం తమ పరిధిలోకి వస్తుందని తెలిపారు. "తాజ్ హోటల్ కాఫీకి రూ. 1000 వసూలు చేస్తే, ఆ ధరలను తగ్గించమని తాజ్ హోటల్‌కి చెబుతారా? ఇది కూడా అంతే. టికెట్ ధరలను పెంచుకోవడం అనేది ఎంచుకునే స్వేచ్ఛకు సంబంధించిన విషయం" అని ఆయన తెలిపారు. మరోవైపు, రోహత్గీ.. కర్ణాటక హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టు పెట్టిన షరతులు ఆచరణకు సాధ్యం కావని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా టికెట్ కౌంటర్లలో డబ్బు చెల్లించి టికెట్లు కొనుగోలు చేసే వారి గుర్తింపు కార్డు (ఐడీ) వివరాలు సేకరించాలన్న ఆదేశాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రోజుల్లో చాలా టికెట్లు 'బుక్‌మైషో' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా అమ్ముడవుతున్నాయి. కౌంటర్లలో టికెట్లు అమ్మడం లేదు. పైగా సినిమా టికెట్ కొనడానికి ఎవరైనా ఐడీ కార్డు తీసుకెళ్తారా? అని ప్రశ్నిస్తూ హైకోర్టు ఆదేశాలు అవాస్తవమని వాదించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది స్పందిస్తూ ఒకవేళ ప్రభుత్వం ఈ కేసులో గెలిస్తే ప్రేక్షకులు అధికంగా చెల్లించిన టికెట్ ధర మొత్తాన్ని తిరిగి చెల్లించేం దుకు వీలుగా ఉండేందుకే హైకోర్టు ఆ రూల్ పెట్టిందని వివరణ ఇచ్చారు. ఈ కేసుపై ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు ఈ పిటిషన్లపై నోటీసులు జారీ చేసింది. అయితే, హైకోర్టు విధించిన మధ్యంతర షరతులు (టికెట్ కొనుగోలు దారుల ఐడీ వివరాలు సేకరించడం వంటివి) తక్షణమే అమలు కాకుండా వాటిపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం..

# కనువిందు చేయనున్న బీవర్ సూపర్ మూన్!



ఖగోళప్రియులకు వింతలను వీక్షించాలని భావించే వారికి గుడ్‌న్యూస్. కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కానున్నది. అంటే నవంబర్ 5న ఆకాశంలో చంద్రుడు సాధారణం కంటే పెద్దగా, మరింత ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. దీన్నే బీవర్ సూపర్ మూన్‌గానూ పిలుస్తారు. ఈ సూపర్ అరుదైన ఖగోళ దృగ్విషయం కాగా.. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత దగ్గరగా చేరడంతో ఈ అద్భుతం దృశ్యం ఏర్పడుతుంది. గతంలో ఇలాంటి అదృశ్యం చైనాలోని చెంగ్డులోని లాంగ్‌క్వాన్ పరత్వ ప్రాంతంలో ఈ దృశ్యం కనిపించింది. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా ఉంటాడు. చల్లని శరదృతువు రాత్రిలో మరింత ప్రకాశవంతంగా ప్రకాశిస్తాడు. ఈ సూపర్‌మూన్ ఈ ఏడాదిలో ఏర్పడనున్న మూడు సూపర్‌మూన్‌లో రెండోది. ఉత్తర అమెరికాలోని స్థానిక తెగల నుంచి బీవర్ సూపర్ మూన్‌గా పేరు వచ్చింది. బీవర్లు శీతాకాలంలో గుహలను నిర్మించే, నదులు గడ్డకట్టే ముందు వేటగాళ్లు ఉచ్చులు వేసే సీజన్‌ను ఇది సూచిస్తుంది. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ, కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా, దూరంగా వెళు_ంటాడు. పౌర్ణమి రోజున చంద్రుడు తన కక్ష్యలో భూమికి దగ్గరగా వచ్చిన దృశ్యాన్ని సూపర్ మూన్‌గా పిలుస్తారు. ఈ సమయంలో చంద్రుడు భూమి నుండి దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటాడు. ఈ కారణంగా ఇది సాధారణ పౌర్ణమి కంటే ఏడుశాతం పెద్దగా ఉంటుంది. అలాగే, 16శాతం ఎక్కువ చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తాడు. చంద్రుడు చేరుకున్న సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు దగ్గరగా ఉన్న పెరిజీ దగ్గర ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. శాస్త్రీయ భాషలో దీన్ని పెరిజీ పౌర్ణమిగా పిలుస్తారు. కానీ, ప్రతి సూపర్‌మూన్ ఒకేలా ఉండదు. చంద్రుడు రాత్రంతా ప్రకాశవంతమైన రాశిచక్రం నక్షత్రరాశి వృషభంలో ఉంటాడు. ప్రకాశవంతమైన కాంతి సమీపంలోని నక్షత్రాలను అస్పష్టంగా చేస్తుంది. కానీ, టెలిస్కోప్ ద్వారా చంద్రుడిని చూస్తే నీరింజ, ఎరుపు నక్షత్రం ఆల్డెబరాన్‌ను చూడొచ్చు. ఇది భూమి నుంచి 65 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. చంద్రుడు, ఆల్డెబరాన్ మధ్య ప్లీయేడ్స్ ఉంది. ప్లీయేడ్స్‌ను సెవెన్ సిస్టర్స్‌గా పిలుస్తారు. ఇది బిగ్ డిప్పర్‌ను పోలి ఉండే మెరిసే నక్షత్ర సమూహం. ఇది భూమి నుంచి 330 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. బీవర్ మూన్‌ను చూసేందుకు ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఆకాశం వైపుగా చూస్తే సరిపోతుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6.49 గంటలకు పూర్ణచంద్రుడు దర్శనమిస్తాడు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం..



ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళు_న్న కోర్బా ప్యాసింజర్ రైలు.. జయరామ్ నగర్ స్టేషన్ వద్ద ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మృతదేహాలను ట్రెయిన్ నుంచి వెలికితీశాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లలో ఆస్పత్రులకు తరలించాయి. ఘటనా ప్రాంతంలో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### లాలూ తాతలు దిగొచ్చినా..
### ఆ సొమ్ము దోచుకోలేరు



బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు.

**ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్**

ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

### యువత 'రీల్స్'లో బిజీగా
### ఉండాలని మోదీ కోరుకుంటున్నారు



**ఇంటర్నెట్ డెస్క్:** సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా.. యువత సోషల్ మీడియా రీల్స్‌లో బిజీగా ఉండాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. సీఎం నీతీశ్ కుమార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారని, అన్ని ఉపాధి అవకాశాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. "సామాజిక మాధ్యమాలు, రీల్స్ చేయడం వంటివాటికి యువత బానిస కావాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు. ఇది 21వ శతాబ్దపు కొత్త మత్తు. యువతను పరధ్యానంలో ఉంచేసి.. విద్య, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాల్లో సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఉండేలా ఇలా చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే గెలవదని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాకు తెలుసని, అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ దిల్లీ పెద్దల ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీలు సర్వసాధారణంగా మారాయని, దీంతో సంపన్న విద్యార్థులు లాభపడుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా మార్చాలనుకుంటున్నట్లు తెలిపారు. వస్త్రాలు, మొబైల్ ఫోన్‌లపై 'మేడ్ ఇన్ బిహార్' చూసి ప్రపంచం ఆశ్చర్యపోతుందన్నారు. నలందాలో అత్యాధునిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్ర వైభవాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

# కడప ముద్దు బిడ్డ పట్టుదల, సంకల్పం ఆమెను ముందుకు నడిపించాయి

పట్టుదల....
సంకల్పం....
ఆత్మ విశ్వాసం....
ఇవే ఆమెను ముందుకు నడిపించాయి...
నల్లపురెడ్డి శ్రీచరణి!
ఇప్పుడు దేశ వ్యాప్తంగా వినిపిస్తున్న మన తెలుగు బిడ్డ పేరు
శ్రీ చరణి జీవిత విశేషాలు...

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలం ఎర్రమల్లె గ్రామానికి చెందిన నల్లపురెడ్డి చంద్రశేఖరరెడ్డి – రేణుక దంపతులకు 4 ఆగస్టు 2004న శ్రీచరణి రెండవ సంతానంగా జన్మించింది. పెద్ద కూతురు చరిత ఎంఎస్ పూర్తి చేసి అమెరికాలో ఉంటున్నది.. ఇంట్లో అందరూ శ్రీచరణిని 'చిన్నా' అని పిలుస్తారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చంద్రశేఖరరెడ్డి ఒక సాధారణ ఉద్యోగి. వీరిది సాధారణ మధ్య తరగతి కుటుంబం. క్రీడా ప్రస్థానం 21 సంవత్సరాల శ్రీచరణికి చిన్నప్పటి నుండి క్రీడలు అంటే ఆసక్తి. ఈ క్రమంలో ఆమె మొదట ఖోఖోలో జాతీయ స్థాయిలో రాణించింది. బ్యాడ్మింటన్, కబడ్డీ, బాగా ఆడేది. అథ్లెటిక్స్ ట్రైనింగ్‌కు కూడా ఎంపికయ్యింది. ఆరవ తరగతిలో చదువుతున్నప్పుడు బ్యాడ్మింటన్‌లో చేర్పించారు. అయితే బ్యాడ్మింటన్ ఆడి, ఇంటికి వచ్చి క్రికెట్ ఆడేది. బ్యాడ్మింటన్ కోసం ప్రొద్దుటూరు అకాడమీలో కొంత కాలం శిక్షణ తీసుకుంది. కానీ ఇక్కడ కూడా. కోచింగ్ తర్వాత ఇంటికి వచ్చి విశ్రాంతి లేకుండా క్రికెట్ ప్రాక్టీస్ చేసేది. ఇట్లా చిన్నప్పటి నుండి కూడా క్రికెట్ అంటే ఆసక్తి. పదోతరగతి చదువుతున్న సమయంలో ఈ ఆసక్తిని కెరీర్‌గా ఎంచుకుంది. అప్పట్లో గుంటూరులో ఖోఖో ఆడేందుకు వెళ్లి అక్కడ క్రికెట్ మ్యాచ్ చూసి తనలోని ఆసక్తికి, ఆసక్తి ఉంటే చాలదు. అందుకు ముందు ప్రోత్సాహం ఉండాలి. తగిన శిక్షణ ఉండాలి. ఇందుకు వ్యయ ప్రయాసలు భరించాలి. కఠోర శ్రమ చేయాలి. అన్నింటికంటే ముందు ఫలితం సాధించాడానికి... ..ప్రతిభ ప్రదర్శించడానికి....సరైన మార్గం దొరకాలి. స్కూల్ క్రీడాకారిణిగా రాణిస్తుందని తల్లిదండ్రులతో చర్చించి మార్గం సుగమం చేసారు. అవిధంగా హైదరాబాద్ కూకట్‌పల్లిలో రంజీ మాజీ క్రికెటర్ సురేష్ దగ్గర శిక్షణ తీసుకున్నది. క్రికెట్ జట్టు ఎక్కువగా పురుషుల క్రీడ కావడంతో తల్లితండ్రులు మొదట్లో కొంత సంశయించి నప్పటికి... తర్వాత కూతురు పట్టుదలను కాదనలేకపోయారు. కానీ క్రీడా ప్రయాణం నల్లేరు మీద నడక కాదు, కత్తి మీద సాములా ముందుకు సాగింది. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని అడ్డు తగులుతున్నా నిరాశ పడకుండా ఎదురుకుంటూ... తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగింది. మొత్తానికి ఆర్థికంగా కుటుంబం ఇబ్బందులు పడుతున్నా కూతురు కేరిర్ విషయంలో శ్రీచరణి తల్లిదండ్రులు ఎక్కడ వెనకడుగు వేయలేదు. అన్ని తామై కూతురుని ముందుకు నడిపించారు. తల్లిదండ్రులతో పాటుగా మేనమామ కిషోర్ కుమార్ రెడ్డి పాత్ర కూడా శ్రీచరణి విజయంలో అద్వితీయమైనది. శ్రీచరణి మొదటి కోచ్ ఇతడే. భారత మహిళా క్రికెట్ జట్టులో కడప నుంచి ప్రపంచ కప్ దాకా... శ్రీచరణి మొదట ఫాస్ట్ బౌలర్గా కెరీర్ ప్రారంభించింది. ఆశించిన ఫలితాలు రాలేదు. స్పిన్నర్‌గా మారి అదృష్టాన్ని పరీక్షించుకుంది. 2019లో బెంగళూరు జాతీయ క్రికెట్ అకాడమీ అండర్-19 వరల్డ్‌కప్ కోసం హైలెవల్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను ఆ శిబిరానికి ఎంపిక చేశారు. ఇందులో శ్రీచరణి ఎంపిక కాలేదు.పట్టుదల మరింత పెరిగింది. 2022లో ఆంధ్ర సీనియర్ జట్టులో చోటు సంపాదించుకుంది.. 2023లో ముంబయిలో జరిగిన టీ20 చాంపియన్ షిప్ లో ఆడింది. 2024 లో ఆమె ప్రదర్శిస్తున్న అద్భుతమైన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌లోని వైవిధ్యం సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వేలంలో ఢిల్లీ జట్టు రూ. 55 లక్షలకు కొనుగోలు చేసింది.2025 మార్చిలో జరిగిన సీనియర్ మహిళల టోర్నీలో భారత్-బీ తరపున ఆడిన శ్రీచరణి తన నైపుణ్యంతో అందరినీ మళ్ళీ రెట్టింపుగా ఆకట్టుకుంది. అవిధంగా అతి తక్కువ కాలంలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూ. పి. ఎల్) ద్వారా సెలెక్టర్ల దృష్టిలో పడింది.ఏప్రిల్‌లో శ్రీలంక పర్యటనకు ఎంపికై, భారత సీనియర్ జట్టులో ప్రవేశం పొందింది. వాస్తవానికి సెలెక్టర్లు నైపుణ్యంతో పాటుగా అనుభవాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. కానీ శ్రీచరణి విషయంలో అనుభవం కంటే నైపుణ్యానికే ప్రాధాన్యత ఇవ్వడం గర్వకారణం.2025 - ప్రపంచ కప్ లో అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపిక కావడం .ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచకప్ 2025లో భారత్ మొట్టమొదటి విజేతగా నిలవడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించింది. 2025 నవంబర్ లో నవీముంబయి వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించడం ప్రపంచ




రికార్డు. .భారత్ విధించిన 299 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా జట్టు నిలకడగా ఆడుతూ విజయానికి 52 పరుగుల దూరంలో ఆగిపోయింది..ఈ విజయంలో మన తెలుగమ్మాయి శ్రీచరణి ఆటలో హైలెట్స్ గమనిస్తే....1 ) 2025లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లలో శ్రీచరణి ఒకరు. 2) శ్రీచరణి దక్షిణాఫ్రికా బ్యాటర్ ఆనికే బోష్‌ను డకౌట్ చేసి, కీలక వికెట్ తీయడంలో సహకరించింది.ఆ తర్వాత, కొద్దిసేపటికే ఆనికేను ఖాతా తెరవకుండానే శ్రీచరణి ఔట్ చేసింది.ఈ రెండు వికెట్లు పడటం భారత్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. 3)ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో ఆమె ఆడిన మొత్తం 9 మ్యాచ్‌లలో 14 వికెట్లు తీయడంతో ఈ జాబితాలో శ్రీ చరణి నాలుగో స్థానంలో నిలిచింది. 4) ఈ జాబితాలో దీప్తి శర్మ తొలి స్థానంలో ఉంది. ఆమె తర్వాత నిలిచిన రెండో భారతీయ క్రీడాకారిణి శ్రీచరణి. బంగారు భవిష్యత్తు 21 సంవత్సరాల శ్రీచరణికి బంగారు భవిష్యత్తు ఉన్నది. "యువరాజ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టినట్టుగా ఎప్పటికైనా యువరాజ్‌లా అలా సిక్సర్లు కొట్టాలనేది " ఆమె ఆశయం.. భారతదేశం తరపున ఆమె మరెన్నో విజయాలు అందుకుని...తన ఆశయాన్ని సాధించి. ... తెలుగు నేల వెలుగుల్ని ప్రపంచ నలుమూలల ప్రసరింపజేయాలని ఆశిద్దాం.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల స్థాయిలో మంగళవారం జరిగిన చెకుముకి సైన్సు సంబరాలు విజయవంతంగా పూర్తయ్యాయని జనవిజ్ఞాన వేదిక పోరుమామిళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడిమే గురయ్య, ఖాసీం వల్లి తెలిపారు. పోరుమామిళ్ల మండలం నుండి 14 టీములు ఈ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి ఓ.ఎల్.ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలబడగా, ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి శ్రీ వెంగమాంబ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలబడింది. ఈ రెండు పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలకు అర్హత సాధించాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్, చెకుముకి పుస్తకాలతో పాటు మెమొంటోలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మన చుట్టూ నెలకొని ఉన్న మూఢ నమ్మకాలను ఎదిరించి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి తన వంతు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగరాజు, ప్రసాద్, పుల్లయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సానుభూతి పరులపై కక్ష సాధింపు చర్యలు మానుకోండి


-మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైసీపీ సానుభూతి పరులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ఉన్న పేస్ టాప్ మైండ్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అతని కుమారుడు నంద్యాల కొండారెడ్డి రాజకీయంగా తమను ఎదుర్కోలేక, వైసీపీ సానుభూతిపరులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ పార్టీకి సానుభూతిపరుడైన ఖురేషి అనే వ్యక్తి విద్యాసంస్థలు నడుపుతున్నాడని అతడిని ఇబ్బంది పెట్టాలని టిడిపి మైనారిటీ నాయకుడు ముక్తియార్ ఈ విద్యాసంస్థను కూలదోయాలని చూస్తున్నాడని ఆరోపించారు. రోడ్డు వెడల్పు లో భాగంగా కాలేజీ అడ్డంగా ఉందని రెవిన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, పోలీసు అధికారులు కాలేజీ వద్ద కు ప్రోక్ లైనర్తో వచ్చారని తెలిపారు. ప్రొద్దుటూరు లో ప్రభుత్వ అధికారులందరూ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి అనుకూలం గానే పని చేస్తున్నారని చట్టపరంగా ఏ అధికారి వ్యవహరించడం లేదని ఆరోపించారు. కళాశాల వ్యవస్థాపకుడు ఖురేషీ మాట్లాడుతూ తను చేస్తున్న వ్యాపారాన్ని వదిలి విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నానని టిడిపి నాయకులు తాను వైసీపీకి సపోర్ట్ చేస్తున్నానని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. పరిస్థితి ఇలాగే చేస్తే తాను ఆత్మహత్య చేసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్ సుబ్బారెడ్డి, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## దక్షిణ మరియు మధ్య ఆంధ్రప్రదేశ్‌లలో రాబోయే 2 రోజుల్లో వర్షాలు పెరుగుతాయి.

(రేపు మరింత వర్షాలు)





**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మొత్తం భారతదేశంపై నైరుతి రుతుపవనాల లాంటి వాతావరణం ఆంధ్రప్రదేశ్‌పైనా ప్రభావం చూపుతోంది. మయన్మార్‌పై ఏర్పడిన అల్పపీడనం మరియు దక్షిణ అరేబియా సముద్రంపై ఏర్పడిన అధికపీడనం వలన ఏర్పడే కన్వర్జెన్స్ కారణంగా పగటిపూట అధిక ఉష్ణోగ్రతల తర్వాత రాయలసీమలో భారీ ఉరుములతో కూడిన జల్లులు మరియు భారీ వర్షాలు కురుస్తాయి. సాయంత్రాలు, రాత్రులు, అర్ధరాత్రి మరియు తెల్లవారుజామున ఈ రకమైన వర్షాలకు ఎక్కువగా అనుకూలంగా ఉంటాయి. మధ్య ఆంధ్రప్రదేశ్ జిల్లాలు మరియు దక్షిణ కోస్తా ఆంధ్రా, దక్షిణ రాయలసీమ ప్రాంతాల్లో రాబోయే 2 రోజుల్లో (రేపు – నవంబర్ 5వ తేదీన రాయలసీమ మరియు దక్షిణ కోస్తాలో మరింత ఎక్కువగా) భారీ ఉరుములతో కూడిన జల్లులు మరియు వర్షాలు చూడవచ్చు. మధ్య ఆంధ్రప్రదేశ్ – కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కాకినాడలోని కొన్ని ప్రాంతాలు, ఎన్టీఆర్ (విజయవాడతో సహా), గుంటూరు జిల్లాలు. దక్షిణ కోస్తా – ప్రకాశం, నెల్లూరు మరియు తిరుపతి రాయలసీమ – అన్నమయ్య, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మరింత వర్షాలు, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లో కొన్ని చెదురుమదురు వర్షాలు ఉంటాయి. విశాఖపట్నం మరియు ఉత్తర ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో కేవలం సాయంత్రం వేళల్లో చిన్నపాటి వర్షాలు మాత్రమే కురవవచ్చు. విశాఖకు భారీ వర్షాలు తెచ్చే అంశం ఏదీ లేదు.

## వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు ౧ దేశవ్యాప్తంగా సమూహ గానం కార్యక్రమం

**నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశం మొత్తం "వందేమాతరం"తో మార్మోగనుంది**

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేశభక్తి భావాలను అలరించే "వందేమాతరం" గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, నవంబర్ 7, 2025న దేశవ్యాప్తంగా విశేషమైన కార్యక్రమం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా ఒకే సమయానికి ప్రజలు కలిసి "వందేమాతరం" గీతాన్ని ఆలపించనున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం ప్రజా ప్రదేశాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంటు ప్రాంగణం, రాష్ట్ర సభలు, జిల్లా కేంద్రాలు మొదలైన చోట్ల నిర్వహించబడనుంది. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని దేశ ఐక్యతకు ప్రతీకగా, ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత బలోపేతం చేసే ఉద్దేశ్యంతో చేపడుతోంది. ఈ సమూహ గానంలో ౧ విద్యార్థులు, కళాశాలల అధ్యాపకులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు వంటి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. అధికారులు తెలియజేసిన వివరాల ప్రకారం, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, వందేమాతరం గీతాన్ని ఏకకంఠంతో ఆలపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.





**వందేమాతరం గీతం నేపథ్యం:**

"వందేమాతరం" గీతాన్ని 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రచించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన ఈ గీతం, తరువాత భారత జాతీయ గీతంగా ప్రకటించబడింది."వందేమాతరం" దేశమాతకు శతకోటీ నమస్సులు!

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు ఎస్ ఎల్ సి స్టూడెంట్ లెడ్ కాన్ఫిడెన్స్ కార్యక్రమం

**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు నారాయణ విద్యా సంస్థలు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్ ఎల్ సి స్టూడెంట్ లెడ్ కాన్ఫిడెన్స్ అనే కార్యక్రమాన్ని నారాయణ ఈ కిడ్జ్ విద్యార్థులు ఎంతో అద్భుతంగా తమ ప్రావిణ్యతను చూపించి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల నుండి ప్రశంసలు పొందారు. ఎస్ ఎల్ సి ప్రోగ్రాంలో విద్యార్థులు టి ఎల్ ఎం ల సహాయంతో ఉపాధ్యాయులు లాగా బోధన చేయడం, చిన్న చిన్న కథలు ,రైమ్స్ చెప్పడం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ఏజీయం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని భవిష్యత్తులో విద్యార్థులు సభాకంపం లేకుండా ధైర్యంగా మాట్లాడుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ స్వాతి, అకడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, రాజేశ్వరి, భారతి, ఏవో శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మురికి నీటితో విద్యాభ్యాసం

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ఎంపీపీ ప్రధాన పాఠశాలలోని విద్యార్థులకు మురికి నీటితో విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. పాఠశాల ప్రక్కనే ఉన్న డ్రైనేజీ కాలువ నుంచి మురుగు నీరు పాఠశాలలోకి చేరడంతో దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు. పాఠశాల ఆవరణం పిల్లలకు అసౌకర్యంగా ఉండటమే కాకుండా రోగాలు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని ఇలాగైతే తమ పిల్లలను పాఠశాలకు ఏవిధంగా పంపాలంటూ ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు. పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఇదే ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రం కూడా నిర్వహణలో ఉంది. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



# మంచి స్పర్శ, చెడు స్పర్శ అంశాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 4.** పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల నందు అంతర్గత ఫిర్యాదుల కమిటీ, మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ అనే అంశంపై విద్యార్థినులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా హాజరయిన బి. జాహ్నవి , కె. వెంకట లక్ష్మి విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ బయట వ్యక్తులు చెడుగా ప్రవర్తించినప్పుడు ధైర్యంగావ్యతిరేకించడం, ఆ స్థలం నుండి దూరంగా వెళ్లడం, విశ్వసనీయ పెద్దవారికి చెప్పడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులకు మానసిక బలం, ఆత్మవిశ్వాసం పెంచే మంచి విషయాలను చెప్పి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 వంటి అత్యవసర నంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై. యామిని అకడమిక్ కోఆర్డినేటర్, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి మహిళా సాధికారత సెల్ కన్వీనర్ రామలక్ష్మి మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ పల్లెలో దివంగత నేత రాచపూడి నాగభూషణం పుట్టినరోజు వేడుకలు



**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలంలోని బ్రాహ్మణపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సంస్థల వ్యవస్థాపకులు,మాజీ జెడ్పిటిసి, ప్రముఖ పారిశ్రామికవేత్త జన్మదిన సందర్భంగా కీ.శే.రాచపూడి నాగభూషణం మరియుకీ.శే.రాచపూడి వెంకటకృష్ణయ్య శెట్టి జ్ఞాపకార్థం నాగభూషణం విద్యాసంస్థల సాయి కృష్ణ విద్యార్థి విద్యార్థినీయుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం అక్కడ ఉన్న వారు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి లో ఈ ప్రభుత్వ పాఠశాలకు మేము అడిగిన వెంటనే 5 క్లాస్ రూములకు తలుపులను మరియు విద్యార్థి విద్యార్థినీలకు కోసం స్టేజి నిర్మాణము పైకప్పు నిర్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ హెడ్మాస్టర్ సుభాష్ రెడ్డి, సుబ్బారావు, పుల్లారెడ్డి, విజయ్ భాస్కర్, సుబ్బమ్మ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు తదుపరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్(యువజన విభాగం )రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొల్లేపర సుబ్బారావు.

ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేస్తా..

సుబ్బారావుకు అభినందనలు.

మా బావగారు కోన శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు.



**పోడూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా(యువజన విభాగం) కొల్లేపర సుబ్బారావు నియమితులయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామానికి చెందిన కొల్లేపర సుబ్బారావుకు చోటు తగ్గడంపై ఆర్యవైశ్య పోడూరు గ్రామ, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పలువురు అభినందించారు. కొల్లేపర సుబ్బారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొల్లేపర సుబ్బారావు తనకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో యువజన విభాగం నుంచి రాష్ట్ర ఉపాధ్యాక్ష పదవిని అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు (మా బావగారు), ప్రధాన కార్యదర్శి గొంట్లా రామ మోహనరావు, రాష్ట్ర యువజన విభాగం ప్రెసిడెంట్ గాజులపల్లి అభినయ్ తదితర రాష్ట్ర కమిటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. గతంలో కొల్లిపర సుబ్బారావు వాసవి క్లబ్ పోడూరు గ్రామ అధ్యక్షుడిగా, ఆర్యవైశ్య పశ్చిమగోదావరి జిల్లా కమిటీలో, వరల్డ్ వార్మ్ కమిటీలో పదవులు చేపట్టి ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి బలోపేతానికి విశేష కృషి ఫలితమే నేడు రాష్ట్ర కమిటీలో చోటు ఎక్కడానికి కారణమైంది.

## జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ మరియు ఆకస్మిక తనిఖీలు ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.

**నెల్లూరు, నవంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** మంగళవారం కలెక్టరు వారి ఛాంబర్లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి పిఎన్‌డిటి),సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (ఏ ఆర్ టి) అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాపెట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్త శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరియు ఆకస్మిక తనిఖీలు మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ



సభ్యులు, ఎన్‌జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి. సుజాత, డి ఐ ఓ డాక్టర్ ఏ.



ఉమామహేశ్వరి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆండాళ్ భాస్కర్, డిఎస్‌పి కె. సిహెచ్. రామారావు, డెమో కె. కనకరత్నం, ఎన్‌జివో కె. కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ఈనెల 5న జిల్లాకు రాక

అంగన్ వాడీ కేంద్రం, పాఠశాలలు, పిహెచ్సీ లను ఆకస్మికంగా తనిఖీ చేయనున్న లంకా దినకర్



**నవంబర్ 04 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఈనెల 5న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న మధ్యాహ్నం 3.20 గంటలకు రైలులో బయలుదేరి సాయంత్రం 6.04 గంటలకు నెల్లూరుకు చేరుకొని గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఈనెల 6వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తారు. ఏదైనా ఒక పిఎం శ్రీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, మధ్యాహ్న పథకం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య, విద్య రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్,ప్రధాన్ మంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతి తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడతారు. కార్యక్రమానంతరం సాయంత్రం 04.35 గంటలకు వందే భారత్ లో నెల్లూరు నుండి బయలుదేరి రాత్రి 07.40 గంటలకు గుంటూరుకు చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దేశ అభివృద్ధిలో సైన్స్ ముఖ్య భూమిక పోషిస్తుంది

-డీఎస్పీ భావన

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేశ అభివృద్ధిలో సైన్స్ ముఖ్య భూమిక పోషిస్తుందని డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భావన తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి ఈరోజు స్థానిక గోల్డెన్ పార్క్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ భావన ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్ ఆధారంగా ప్రజల జీవనం ఉండాలని, భారతదేశ అభివృద్ధిలో సైన్స్ ప్రముఖ స్థానం వహిస్తుందని అన్నారు. సాంప్రదాయాల్లో శాస్త్రీయంగా ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దొంగ బాబాలను ప్రజలు నమ్మి మోసపోకూడదని చెప్పారు. శాస్త్రీయ ఆలోచనలను విద్యార్థులందరూ ఫాలో కావాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం జెవివి ప్రధాన లక్ష్యమని, చెకుముకి ద్వారా విద్యార్థుల్లో ఆలోచన సరళి పెంచాలని, సృజనాత్మకతను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఒకవైపు వర్షం వస్తూ ఉన్న అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమని అన్నారు. చెకుముకి సంబరాలలో విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డా.సూర్యనారాయణ రెడ్డి, సునీత, రాజశేఖర్, మురళీ గుప్త, రాజేష్, రాజ్యలక్ష్మి, గోపీనాథ్ రెడ్డి,



రవిబాబు, దేవమణి, సుందరమ్మ, శిరీష, వెంకట్, భాస్కర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

**చెకుముకి విజేతలు**

ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి బహుమతి ఎస్.పి.సి.యన్ హైస్కూల్, ద్వితీయ బహుమతి వై.వి.ఎస్.హైస్కూల్ తృతీయ బహుమతి ఎస్. కె.సి.వి.ఎస్ హైస్కూల్ పొందగా ప్రైవేటు విభాగంలో తొలి రెండు బహుమతులనూ గౌతమ్ హైస్కూల్ రాగా తృతీయ బహుమతి ని గోపీకృష్ణ హైస్కూల్ వచ్చింది.

**జూనియర్ చెకుముకి విజేతలు:**

ప్రభుత్వ స్కూల్ విభాగంలో ఎస్.వివి ప్రభుత్వ బాలుర హైస్కూల్, జిల్లాపరిషత్ చౌడూరు, జిల్లా పరిషత్ అమృత నగర్ లు వరుసగా మొదటి,ద్వితీయ,తృతీ య విభాగంలో వచ్చాయి.

ప్రైవేటు విభాగంలో అరవింద, గీతాంజలి, గౌతమ్ హైస్కూల్ లు వరుసగా బహుమతులను సాధించాయి.

**సబ్ జూనియర్ విభాగంలో**

ప్రభుత్వ విభాగంలో చౌడూరు,రమణ మహర్షి, జిల్లా పరిషత్ చెన్నమరాజుపల్లె రాగా ప్రైవేటు స్కూల్ విభాగంలో గౌతమ్, వాగ్దేవి, ఆదిత్య స్కూల్స్ బహుమతులను సాధించాయి.

## నెల్లూరు నగరం లో కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన..

నగరం లో మొదటగా లక్ష్యాన్ని పూర్తి చేసిన 52 వ డివిజన్...

గడప గడప కు తిరిగి అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ. .



**నవంబర్ 04 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కోటి సంతకాల నెల్లూరు నగర నియోజకవర్గంలో మొదటగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన 52వ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా మరియు వైసిపి నేతలను అభినందించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు నగర నియోజకవర్గంలో మొదటగా పూర్తి చేసిన 52వ డివిజన్ ఇన్ చార్జ్ మహబూబ్ బాషా గారిని డివిజన్ కో ఆర్డినేటర్ కందుకూరి రమేష్ గార్లతో పాటు పలువురు వైసిపి నేతలను వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు అభినందించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కిందపూర్తి చేసిన 2 వేల పత్రులను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారికి వారు అందజేశారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన డివిజన్ నేతలు కూడా పనిచేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నెల్లూరు నగర నియోజకవర్గం ముందుండేలా ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

## నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 2వ డివిజన్,

**నవంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** పెద్దచెరుకూరు రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కొంతమంది యూరియాపై వదంతులు సృష్టిస్తున్నారు, ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్ లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మరియు సంక్షేమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దూసుకుపోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పంట వేసిన ప్రతి రైతుకు యూరియా అందిస్తాం. పై కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మనుబోలు శేషారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ దాట్ల చక్రవర్తిన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ మనుబోలు రామ్మోహన్ రెడ్డి,2వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల అనిల్, పెద్దచెరుకూరు పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ అజయ్ రెడ్డి, పెద్దచెరుకూరు పి.ఎ.సి.ఎస్. సొసైటీ డైరెక్టర్లు రాచూరు రమేష్ యాదవ్, సుబ్బరామయ్య, టిడిపి నాయకులు మేకల హరి, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోలూరు



సుబ్బయ్య, బండి శ్రీకుమార్, మురళి రెడ్డి, బాబురావు, సురేంద్ర, శివయ్య, కడిమి సుధాకర్, రఘురామిరెడ్డి, శంకర్ రెడ్డి, సత్యం రాజు, శంకరయ్య, హుస్సేన్, అజీజ్ ఉల్ల, తదితరులు పాల్గొన్నారు.

# హరితాంధ్ర మనందరి లక్ష్యం కావాలి

– జి.చిన్నయ్య
రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, పులివెందుల.
ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క ను నాటుదాం..
పచ్చదనాన్ని పెంచుదాం-వి.వి.వరప్రసాద్
మున్సిపల్ ఛైర్మన్, పులివెందుల.
ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ డే -6 కార్యక్రమాలు.
పచ్చని మొక్కలు నాటిన ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు.
ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు.



**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పులివెందులలోని మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ - వన్ స్పెషల్ క్యాంపు డే-6 కార్యక్రమాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ ఇస్లాంపురం నందు ఎన్.ఎస్.ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత, జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి. సనావుల్లా ఆధ్వర్యంలో " మొక్కలు ప్రాధాన్యత మరియు మొక్కలు నాటే కార్యక్రమాలపై అవగాహన , ప్రదర్శనలు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంప్ కి విశిష్ట అతిథిగా పులివెందుల ఆర్డీవో జి.చిన్నయ్య మాట్లాడుతూ.." జన్మంతా మోసే నేల తల్లి రుణాన్ని ఎన్ని జన్మలెత్తినా మనం తీర్చుకోలేమని,చిన్న చిన్న మొక్కలు నాటి నేలమ్మ ఆయుష్షును కాపాడి రుణం తీర్చుకోవాలని పెర్కొన్నారు.. అలాగే వాలంటీర్లను ఉద్దేశించి సమాజ సేవ చేయడంతో పాటు విద్యలో కూడా రాణించి ఉన్నత పదవులు, శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ పర్సన్ వి.వరప్రసాద్ మాట్లాడుతూ "ఎప్పుడైనా వర్షం ఎక్కడ నుండి కురుస్తుంది అని పిల్లలు అడిగితే..? ఆకాశం నుండి కురుస్తుంది అని.. కాకుండా మనము ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం వస్తుందని తెలియజేశయాలి అని అన్నారు.. జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా మాట్లాడుతూ " చెట్లు నాటుదాం - పచ్చదనాన్ని పెంచుదాం అని.. చెట్టు లేక పోతే జీవ కోటి లేదని... మనము లేకపోయినా చెట్లు ఉంటాయని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ " ఇంటికి ఒక చెట్టు మనిషికి ఒక మొక్క నాటుదామని స్వచ్ఛమైన ప్రాణవాయువు పీల్చుదామని, చెట్టు నాటి కాలుష్యాన్ని నివారించాలని వివరించారు. అనంతరం ఇస్లాంపురం ఉర్దూ హైస్కూల్ ఆవరణంలో పలు మొక్కలు నాటడం జరిగినది. పర్యావరణ పరిరక్షణ కోసం.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అని ప్రతిజ్ఞ చేశారు. వాలంటీర్లు స్కూల్ విద్యార్థులకు, చుట్టు పక్కల ప్రజలకు మొక్కల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ హాఫీజుల్లా, ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.బాల నారాయణ, యూనస్, లలిత, సువర్ణ వార్డ్ కౌన్సిలర్స్ కిషోర్, అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి డిగ్రీ కళాశాలలో ముగిసిన ఏ ఐ సర్టిఫికెట్ కోర్స్






**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో డైరెక్టర్, కళాశాల విద్య,అనుమతితో మరియు పి ఎం ఉష సాఫ్ట్ కాంపోనెంట్స్ కోఆర్డినేటర్ రవిశంకర్ శర్మ పర్యవేక్షణలో అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 31 పదిహేను రోజులుగా కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో ప్రత్యేకించి కళాశాల విద్యార్థినులకు 'జెన్ ఏ ఐ టూల్స్ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్' పై సర్టిఫికెట్ కోర్సును నిర్వహించడం జరిగింది. నవంబర్ 4న మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ లక్ష్మయ్య అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడు తూ విద్యార్థినులకు ఈ కోర్స్ నిర్వహించడంపై డైరెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే విద్యార్థులు రాబోవు తరమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కావున దీనిపై అవగాహన కలిగి ఉండి రాబో యే రోజుల్లో మంచి ఉద్యోగా ల్లో స్థిరపడాలని ఆకాంక్షించా రు. గత పదిహేను రోజులుగా విద్యార్థులు నేర్చుకున్న ప్రతిభా పాటవలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించడం జరిగింది.ఈ సర్టిఫికెట్ కోర్సులో పాల్గొని విజయవంతంగా కోర్స్ పూర్తి చేసిన వంద మంది విద్యార్థు లకు ఈరోజు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ జమ్మి లాబీ, కళాశాల సోషల్ మీడి యా కోఆర్డినేటర్ కె రాజశేఖర్, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా







ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి




**ఎమ్మిగనూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి):** ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రోగులను ఆరా తీశారు.మంగళవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా చిన్నపిల్లల వార్డు, ఆప్తమాలజీ (కంటి) ఓపి విభాగం, రేడియాలజీ విభాగం, అత్యవసర విభాగం, గైనిక్ వార్డు, ఫాలోఅప్ ఓపి విభాగాలను పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలు, భోజనం, పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రేడియాలజీ జనరల్ సర్జరీ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా అవసరం ఉంటే వైద్యులను పిలిస్తే వెంటనే స్పందిస్తున్నారా? వార్డులో రోజుకి ఎన్ని సార్లు వైద్యులు సందర్శిస్తున్నారు. పేషెంట్ లను బాగానే చూసుకుంటున్నారా టాయిలెట్ మెయింటెనెన్స్ ఎలా ఉంది. ఏమైనా పరీక్షలకు, మందులకు బయటికి రాసి పంపిస్తున్నారా,డబ్బులేమైనా అడుగు తున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని కలెక్టర్ పేషెంట్ బంధువులను ఆరా తీశారు? వైద్యులు ఏమైనా అవసరం ఉండి పిలవగానే వెంటనే స్పందిస్తున్నారని, వైద్యులు వార్డులో రోజుకి 3, 4 సార్లు వస్తుంటారని, టాయిలెట్ లు శుభ్రంగా ఉంటాయని, పరీక్షలకు, మందులకు బయటికి పంపడం లేదని పేషెంట్ బంధువులు కలెక్టర్ కు వివరించారు.అత్యవసర విభాగాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ప్రతి రోజు ఎంతమంది రోగులు అడ్మిట్ అవుతారని, ఏ ఏ జబ్బులతో అడ్మిట్ అవుతున్నారని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు? రోజూ 30 నుండి 40 మంది రోగులు వస్తున్నారని, అందులో రోడ్డు ప్రమాదాలు, కుక్క కాటు, పాము కాటు, జ్వరం, దగ్గు, ఆయాసం వంటి కేసులు అధికంగా ఉన్నాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కి వివరించారు.ఫాలోఅప్ ఓపి విభాగంను పరిశీలిస్తూ ఎన్ని ప్రసవాలు జరిగాయని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు.అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగినట్టు కలెక్టర్ కు వైద్యులు వివరించారు. సిజేరియన్ ప్రసవాల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. ఆప్తమాలజీ విభాగంలో నెలకు సగటుగా 32 నుండి 40 కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిలో ఎక్కువగా శుక్లాల ఆపరేషన్లు జరుగుతున్నట్టు వైద్యులు కలెక్టర్ కి వివరించారు.ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపీ, వార్డు లలో పేషంట్లతో మాట్లాడి వైద్య పరంగా వారికి అందజేస్తున్న సేవలు ఏ విధంగా ఉన్నాయి అని రోగుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు. వైద్యులు ఏ విధంగా వైద్య సర్వీసులు అందిస్తున్నారు? ప్రతిరోజు వార్డు కి ఎన్నిసార్లు వచ్చి పేషంట్ లను చెక్ చేస్తున్నారు,మెడిసిన్ ఇక్కడే రాస్తున్నారా లేదంటే బయటికి పంపిస్తున్నారా డబ్బులేమైనా అడుగుతున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా, భోజనం రోజూ పెడుతున్నారా, భోజనం రుచిగా ఉంటుందా, భోజనం సరిపోతుందా,లేదా టాయిలెట్ లు శుభ్రంగా ఉంటున్నాయా లేదా అనే విషయాల గురించి అడగడం జరిగిందని, దీనిపై రోగులు సానుకూలంగా స్పందించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అన్ని వార్డులలో ఉన్న పేషెంట్లను వైద్యులు బాగా చూసుకుంటున్నారని, ముఖ్యంగా గైనిక్ వార్డులో వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని వారు సంతృప్తి వ్యక్తం చెందడం జరిగిందన్నారు.వైద్యులు బాగా సేవలు అందజేస్తే ప్రజల బాగా ఆదరిస్తారని దీని ద్వారా అర్థమైందన్నారు. టాయిలెట్లను, వార్డులు చాలా బాగా శుభ్రంగా ఉంచారని కలెక్టర్ తెలిపారు.నెలకు 11 వేల ఓపీ వస్తుందని, 1300 ఐపి కి ట్రాన్స్ఫర్ అవుతున్నారు అన్నారు.. అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగాయని సిజేరియన్ ప్రసవాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు..ఆప్తమాలజీ విభాగంలో కూడా ఆపరేషన్ లు బాగానే జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తహసిల్దార్ శేషఫణి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



**గుంటూరు:(అక్టోబర్ 01 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశం మంగళవారం జరిగగా...ఈ సమావేశంలో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్, సహచర పి.యు.సి సభ్యులతో కలిసి పి.యు.సి సభ్యులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించి, వార్షిక నివేదికలు, కార్యకలాపాలు మరియు సాధారణ పనితీరును సమీక్షించారు. ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థల గురించి చర్చించారు.

## వైద్య విద్యా రంగంలో పిపిపి విధానం వద్దు:

వైఎస్ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్



**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** వైద్య విద్యా రంగంలో పిపిపి విధానం వద్దని వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గుంతకల్లు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి సూచనలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సందర్భంగా విద్యార్థులతో సంతకాల సేకరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్లో చదువుతున్నటు వంటి విద్యార్థుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా మారింది. అధికారంలోకి వచ్చే ముందు కేజీ నుంచి పేజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువా త మాట మార్చి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి మెడికల్ కాలేజ్ అన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు 60 సంవత్సరాల లీజుకు ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని వైయస్సార్ విద్యార్థి విభాగంగా మేము అడుగుతా ఉన్నాం. కూటమి ప్రభుత్వం విధానం ఈ రోజుల్లో చూస్తే పేద బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి విద్యార్థులు మెడికల్ చదువులు చదవకుం డా ఈరోజు మెడికల్ కాలేజ్ ని ప్రైవేట్ పరం చేస్తా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న విద్యార్థి విద్యార్థులంతా కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా మండి పడుతున్నటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చూస్తా ఉన్నాం. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయాలా లేనిపక్షంలో రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ విద్యార్థి విభాగంగా మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నా రు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం మండల ఉపాధ్యక్షుడు గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, విద్యార్థి నాయకులు అజయ్, జయ,మధు,అనిల్ తదితరు లు పాల్గొన్నారు.

## కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన తమ్మిశెట్టి రామాంజనేయులు



**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** మండలంలోని కసాపురం గ్రామం నందు ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా విరాళా లు సేకరిస్తున్న సందర్భంగా కసాపురం బలిజ సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రామాంజనేయులు లక్ష రూపాయలు విరాళాన్ని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీకి మంగళ వారం అందజేశారు.ఈ కార్యక్రమం లో కసాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ప్రెస్ మీట్



**ఆళ్లగడ్డ నవంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** సోమవారం నాడు మీడియా ముందు ప్రెస్ మీట్ లో వైసీపీ నాయకుడు మైకులు ఉన్నాయి కదా అని పూనకం వచ్చినట్లు మాట్లాడడం జరిగిందని, నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి అన్నారు.సీఎం తో ఫోటోల కోసం ఫోజులిచ్చే అంత కర్మ మా ఎమ్మెల్యే కు అవసరం లేదని, ప్రజలు రైతులందరూ బాగుండాలని రైతులకు నష్టపరిహారం అందేలాగా సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడడం జరిగిందని, మీ వైసీపీ నాయకుల్లాగా జగన్ తో ఫోటో దిగడం కోసం గేటు కాడ కాపలా కాసేంత కర్మ మాకు పట్టలేదు అని తెలిపారు.మీరు మొన్నటిదాకా ఇసుక బకాసురుడు ఆళ్లగడ్డలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుంది అంటూ, పోస్టర్లు వేపించి మరి వారిని తిట్టని రోజు అంటూ లేదు, అదే పార్టీ వారు నిన్ను మా స్థాయి కి కూడా సరిపోవు నువ్వు నీకు మాట్లాడే అంత అర్హత లేదు అన్నారు, ఈరోజు వీళ్ళందరూ నీకు బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు అయ్యారు, ఎవరు ఎలా మారుతున్నారో ఒకసారి నువ్వే ఆలోచించుకోమని శీలం హరికుమార్ రెడ్డి తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది రాష్ట్రమంతటా ఇంకా వర్షాలు పడుతున్నాడంతో తగ్గిన వెంటనే కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు న్యాయం జరిగేలాగా చేస్తారని చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇసుక గురించి మాట్లాడితే గత ప్రభుత్వంలో 12000నుండి 15000 పెట్టినా కూడా ఇసుక దొరికేది కాదని మా ప్రభుత్వంలో టన్ను 950 రూపాయలు ట్రాన్స్పోర్ట్ తో కలిపి ఇవ్వడం జరుగుతుందని, మీకు ఏమైనా సమస్యలుంటే ఎమ్మెల్యే గారి టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఫోన్ చేసి చెప్పమని చెప్పడం జరిగింది..మీరు ఏదో జగన్ దృష్టికి వెళ్లాలని చెప్పి అనవసరమైన ప్రెస్ మీట్ లు పెట్టి మీడియా ముందు ఊగిపోతే ఏమి రాదని, మేము పార్టీలకు అతీతంగా నష్టపోయిన ప్రతి ఒక రైతుకు నష్టపరిహారం అందించేలాగా సీఎం దృష్టికి తీసుకెళ్లామని, మా ఎమ్మెల్యే గారిని విమర్శించే స్థాయి నీది కాదని ఏదైనా ప్రజలకు ఉపయోగపడేది చేయమని ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, గుండం పాడు మెట్ల భాస్కర్, మిట్టపల్లె సతీష్ తెలియజేయడం జరిగింది.

# ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలి

**అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**ఏమ్మిగనూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి):** అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా.భోజనం రుచిగా ఉంటుందా. సరిపోయేంత భోజనం పెడుతున్నారా, క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా.అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు.భోజనం రుచిగా పెడుతున్నారని, సరిపోయినంత పెడుతున్నారని, క్యాంటీన్ శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు.అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది.ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు.కర్రీ సరిపోతుందా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంత్ సేవాలల్ ఆలయంలో 108 కేజీల కుంకుమార్చన





**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం లోని గొల్లల దొడ్డి గ్రామంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మస్థల మైనటు వంటి సేవాగాడ్ పుణ్యక్షేత్రము నిర్మించి రజతోత్సవం 25 సంవత్సర ములు పూర్తయి నందున నవంబర్ 5 నేడు శ్రీ శ్రీ జగన్మాత అమ్మవారు ఆలయం నందు శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మరియు శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం,అష్టలక్ష్మి యంత్రార్జన 108 కేజీల కుంకుమతో అర్చన మరియు కార్తీక పౌర్ణమి లక్షదీపా దీపోత్సవం ప్రత్యేకం గా నిర్వహించడం జరుగును ఈ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా సేవాగాడ్ కు వచ్చి అమ్మవారి ని దర్శించుకోవాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఆహ్వానించారు. నవంబర్ 4వ సేవాగాడ్ నందు ప్రత్యేక పూజలు నవంబర్ 4 మంగళవారం నా సేవా గాడ్ నందు జగన్మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రెసిడెంట్ జగన్నాధ రావు, సేవాగాడ్ ధర్మకర్త శ్రీ మహారాజ్ కర్ణాటక వారు.వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, ఉపాధ్యక్షుడు కేశవ నాయక్, ట్రస్ట్ సభ్యులు భూక్యా వెంకటరమణ నాయక్,డాక్టర్ శ్రీరాములు నాయక్,మీటు నాయక్,సుధాకర్ నాయక్, రామానుజులు నాయక్, నారాయణ నాయక్,శివ నాయక్, మల్లికార్జున, మోతిచంద్ చౌహాన్ మహారాష్ట్ర మొదలగువారు వారు పాల్గొన్నారు

# శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలో 6 న కోటి మహా దీపోత్సవం

**కార్తికేయుని రూపంలో వెలిసిన నిత్య కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వరుడు**

**కోటి దీపోత్సవములో పాల్గొంటే కాలసర్ప దోష నివృత్తి**

**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కృత్తికా నక్షత్ర యుక్త కార్తీక మాసంలో నిత్య కళ్యాణ దేవతామూర్తులుగా వెలుగుతున్న శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో 6తేదీ గురువారం నాడు కోటి మహాదీప ఉత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. వైయస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలిసిన నిత్య కళ్యాణ దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ,భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ భక్తాదుల పాలిట కొంగు బంగారం గా నిలుస్తున్నారు .కార్తీక మాసంలో కార్తికేయుడుగా పిలవబడే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తన విశ్వరూపమైన కార్తికేయ రూపంలో ఆలయంలో కొలువై ఉండడం ఒక విశిష్ట ప్రత్యేకత.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పాశహస్తుడిగా నెమలి మీద ఆసీనుడై కాలసర్పాన్ని నెమలి చేత బంధించబడి ఉన్నటువంటి మూర్తిగా ఉండడం ఈ ఆలయం మరో ప్రత్యేకత .అంతేగాక షణ్ముఖుడిగా ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మధ్యలో రెండు కంటాలు కలిసి ఉండడంతో ఇటువంటి రూపంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు విశిష్టమైనటువంటి మహిమ చూపుతాడని భక్తాదుల నమ్మకం .అంతేగాక కార్తీకమాసం మహా విష్ణువుకు కూడా చాలా ప్రీతికరమైనటువంటి మాసం కావడంతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పక్కనే మహావిష్ణువు ఈ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మోక్షావతారంలో వెలిసి ఉండడంతో ఈ ఆలయంలోని దేవతా మూర్తులను కార్తీక మాసం కృత్తికా నక్షత్ర శుభ ఘడియలలో దర్శిస్తే విశేషమైన శుభ ఫలితాలు పొందుతారని విజ్ఞులు వెల్లడిస్తున్నారు.గురువారం ఉదయం సర్ప శాంతి కాలసర్ప దోష నివృత్తి హోమం అంగారక రాహు కేతు గ్రహ అర్చనలు హోమాలు తదితర పూజా సేవలు నిర్వహించనున్నారు .సాయంత్రం ఐదు గంటలకు వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మయూర వాహనం పై ఆలయ మాడవీధులలో ఊరేగింపు నిర్వహించనున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణవ ల పూజలతో దీప లక్ష్మి పూజ నిర్వహించి కోటి మహాదీపోత్సవాన్ని వెలిగించనున్నారు అనంతరం జ్వాలాతోరణం కార్యక్రమం కూడా కనుల పండువు గా నిర్వహిస్తారు .కృత్తికా నక్షత్రంతో కూడుకున్న కార్తీకమాసం విశిష్టమైనటువంటి ఫలితాలు ఇస్తుందన్న



విశ్వాసం నమ్మకంతో విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేస్తుంటారు .ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఆలయ ప్రధాన సేవకులు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తాదులందరికీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం:స్పెషల్ అధికారి డిఆర్డిఏ జీల్లా పిడి రమణారెడ్డి**

**నందవరం,నవంబరు 04 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నియోజవర్గం స్పెషల్ అధికారి డిఆర్డిఏ కర్నూలు జిల్లా పిడి రమణారెడ్డి సమీక్ష సమావేశం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. నందవరం మండలం గ్రామాల పరిధిలో ఉన్న సంబంధించిన ఎన్ని గృహాలు మంజూరు అయ్యాయో వాటిని పురోగతికి తీసుకురావడం కోసం మంగళవారం మండలంలో ఉన్న ఇంజనీర్ అసిస్టెంట్ ప్రోగ్రెస్ విషయమే చెప్పడం జరిగింది. నియోజవర్గం స్పెషల్ అధికారి డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ,అందులో ఎవరైతే వెనుకబడి ఉన్నారో గృహాలుకట్టుకున్నట్టుగా వారికి అడిషనల్ పేమెంట్ ఏభై వేల రూపాయిలు వస్తుంది ఇల్లు కట్టుకుంటే మీకు దశలవారీగా బిల్లులు కూడా మంజూరు అవుతాయని అని ప్రతి ఒక్క లబ్ధిదారునికి తెలియజేయాలి అని సమావేశంలో తెలిపారు అలాగే గృహాలకు సంబంధించి కొత్త గృహాలకు ఏవైతే దరఖాస్తు పెట్టుకున్నారో వాటి యొక్క ఆధారాలు అన్ని స్వీకరించి బేస్ మట్టం కట్టుకున్న వారికి మొదటిగా గృహ అర్హత ఉంటే వారికి కొత్తగా వచ్చే ఉంటే వారి యొక్క గృహాలను పరిశీలించి వాటిని మంజూరు కొరకు తీసుకోవాలి అని తెలియజేశారు.ఈ సమావేశానికిమండల అధికారులు ఎంపీటీవో



పుల్లయ్య,డిప్యూటీ ఎంపీడీఓస్లీపింగ్ సందీప్,హౌసింగ్ డిఈఈ ప్రసాద్,ఎఈ వెంకటేష్,డిఆర్డిఏ ఏపీఎం రాఘవేంద్ర, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మురళి కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ,సీసీ చిన్నమ్మ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన రైతు బజార్ ను అధికారులతో కలిసి పరిశీలించిన టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి



**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మార్కెట్ యార్డ్ నందు నూతనంగా నిర్మించిన రైతు బజార్ ను మంగళవారం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆర్డీవో చంద్ర చంద్రమోహన్, ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ మీడియాతో మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే రైతులు ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న మార్కెట్ బయట రోడ్డుమీద వ్యాపారాలు కొనసాగించడం వల్ల ట్రాఫిక్కు చాలా ఇబ్బందులు కలుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు మరియు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఇక్కడ నిర్మించిన రైతు బజార్ ను త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన రైతు బజార్ లోని 33 రూములను రైతులకు కేటాయిస్తే రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా వారు పండించిన కూరగాయలను వారే అమ్ముకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**శిరివెళ్ల నవంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి.మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బిజేంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు .పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపుతో, ప్రజల ఆరోగ్యంవిద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి లు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వై సర్పంచి రమణారెడ్డి శనగ సుబ్బారెడ్డి, కీసర లక్ష్మిరెడ్డి సిసింద్రారెడ్డి కాశయ్య ,మారిన్న, కాశిరెడ్డి కొండయ్య ,సుబ్బరాయుడు మధర్వలి తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ నుండి సుమారు 1 కోటి రూపాయలు మునిసిపల్ ఖాజానాకు జమ చేసేంతవరకు రిలే నిరాహారా దీక్షలు

**- మాజీ ఎమ్మెల్యే**




**నవంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** 05-11-2025 వ తేదీన బుధవారం ఉదయం 09:30 గంటలకు స్థానిక మునిసిపల్ ఆఫీస్ వద్ద రిలే నిరాహారా దీక్షలలో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభించి దీక్షలో పాల్గొనెదరు, కావున వై.యస్.ఆర్.సి.పి శ్రేణులు అందరు తప్పక హాజరు కావాలని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

## పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**ఏమ్మిగనూరు నవంబర్ 04 (ప్రజా జ్యోతి ):**పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పరిధిలో నగర శివార్లలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ స్పందించి స్లాట్ బుకింగ్ లో వస్తున్న సాంకేతిక సమస్యలు, తేమ శాతం వంటి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.పత్తి తేమశాతం (మాయిశ్చరైజేషన్) 20 శాతం వరకు సీసీఐ కొనుగోలు చేయాలని ఇప్పటికే లేఖ రాశాం. ప్రస్తుతం 12% వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. 13% నుండి 14% తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని సూచించాం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిపై ఆలూరు ఎమ్మెల్యే వ్యాఖ్యలు అనుచితం

వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ




**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండల సర్వసభ్య సమావేశంలో ఆలూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విరూపాక్షి గారు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాల్లా బొజ్జమ్మ గారు తీవ్రంగా స్పందించారు.బొజ్జమ్మ మాట్లాడుతూ మీ ప్రభుత్వ కాలంలో రైతులకు ఎన్నో అన్యాయాలు జరిగాయి. వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వకుండా రైతులను నిర్లక్ష్యం చేశారు. కానీ మా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంది. వ్యవసాయ పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తోంది," అని పేర్కొన్నారు."మీరు కల్తీ మందులు అమ్మడం, స్కామ్‌లలో పాల్గొనడం మీకు అలవాటే. ఆలూరు ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు ు దమ్ము ఉంటే అసెంబ్లీలో మాట్లాడండి. ఇక్కడ హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు," అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తం గా ఉల్లి పంటలు తీవ్రంగా నష్టపోయాయి. రైతుల కష్టాలను గుర్తించిన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు హెక్టారుకు ?50,000 పరిహారం ప్రకటించడం రైతు సంక్షేమానికి మైలురాయి. ఉల్లి, పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభమైంది. ఉల్లి రైతులకు కూడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం అందించనుంది. ఇది నిజమైన రైతు ప్రభుత్వం ు రైతు పక్షపాత కూటమి ప్రభుత్వం. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతుల అభివృద్ధి, సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం," అని శ్రీమతి బొజ్జమ్మ తెలిపారు.

## కడప నగరపాలక సంస్థ కమిషనర్ పర్యటన



**కడప, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న ఉదయం నిర్వహించిన విజిట్‌లో భాగంగా నార్త్ జోన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించారు.మొదటగా అమీన్ పీర్ పెద్ద దర్గా వద్దకు విచ్చేసిన కమిషనర్ దర్గా వారు నిర్వహించనున్న పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపై గుంతలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు కార్పొరేషన్ అదనపు కమిషనర్, ఆరోగ్య అధికారి, డి.ఈ., ఏ.ఈ., ఎస్.ఐ., అలాగే దర్గా పీఠాధిపతులు పాల్గొన్నారు.తరువాత కమిషనర్ సంధ్య సర్కిల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్ లోపల పరిశుభ్రత, భోజనం నాణ్యత, సేవల నిర్వహణ పట్ల సిబ్బంది మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. భోజనం కోసం వచ్చే ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అసౌకర్యం కలగకూడదని ఆదేశించారు.

## మత్స్యకారులకు సరుకులు పంపిణీ



**విడవలూరు నవంబర్ 4 ( ప్రజా జ్యోతి)** మండలంలోని రామతీర్థం పంచాయతీలో రామలింగాపురం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆవుల వాసు నాయకత్వంలో మొంత తుఫాన్ కారణంగా మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోల్పోవడంతో ప్రభుత్వం 50 కేజీల బియ్యం కేజీ ఉల్లగడ్డలు , కేజీ ఎర్రగడ్డలు, కేజీ చక్కెర, కేజీ ఆయిల్ ప్యాకెట్ నాయకులతో కలిసి ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల వాసు మాట్లాడుతూ ముంతా తుఫాన్ కారణంగా మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సరుకులను ఎంతోమంది కుటుంబాలకు ఆధారపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణయ్య, ఎన్ పాకీరయ్య స్కూల్ చైర్మన్, కే దయాకర్, చిన్న, చిట్టి, సేటి, యాదగిరి, వెంకయ్య, జయరాం, శ్రీను, కాపులతో కలిసి పాల్గొన్నారు.ద

## మహిళా రైతుల సాధికారతకు అడ్వాంటా సీడ్స్ ముందడుగు

- పొందూరు లో సీడ్ డ్రిల్ యంత్రాల పంపిణీ








**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** అడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (అడ్వాంటా సీడ్స్) సంస్థ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద పొందూరులో మహిళా రైతులకు మాన్యువల్ సీడ్ డ్రిల్ యంత్రాల ఉచిత పంపిణీ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులకు ఆధునిక సాంకేతిక పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడ్వాంటా టెరిటరీ సేల్స్ మేనేజర్ దుప్పల శ్రీధర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా సమయం ఆదా, శ్రమ తగ్గింపు, పంట ఉత్పాదకత పెంపు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.మహిళా రైతులు వ్యవసాయ అభివృద్ధిలో ముఖ్యమైన భాగస్వాములని , అడ్వాంటా సంస్థ ఎల్లప్పుడూ రైతుల పక్కనే ఉంటుందన్నారు. ఈ సీడ్ డ్రిల్ యంత్రాలు వారి కష్టాన్ని తగ్గించి, పనిలో సమర్థతను పెంచుతాయన్నారు.మహిళా రైతులు అడ్వాంటా సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ యంత్రాలు తమ రోజువారీ వ్యవసాయ పనులను సులభతరం చేస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం, అడ్వాంటా బృందం రైతులకు యంత్ర వినియోగం మరియు సంరక్షణపై ప్రదర్శన నిర్వహించారు.ఉత్తరాంధ్ర మూడు జిల్లాలలో దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## మంచి స్పర్శ బి చెడు స్పర్శ పై అవగాహన సదస్సు.




**పోడూరు, నవంబర్ 4,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు అంతర్గత ఫిర్యాదుల కమిటీ మరియు మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ అనే అంశంపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ గా విమెన్ ప్రొటెక్షన్ సెల్ నుండి బి. జాహ్నవి , కె. వెంకట లక్ష్మి హాజరయ్యారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బయట వ్యక్తులు చెడుగా ప్రవర్తించినప్పుడు ధైర్యంగా నో అని చెప్పడం, ఆ స్థలం నుండి దూరంగా వెళ్లడం, విశ్వసనీయ పెద్దవారికి చెప్పడం వంటి చర్యలు నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థినులకు మానసిక బలం, ఆత్మవిశ్వాసం పెంచే మంచి విషయాలను చెప్పి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 వంటి అత్యవసర నంబర్ల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వై. యామిని అకాడమిక్ కోఆర్డినేటర్, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి ,మహిళా సాధికారత సెల్ కన్వీనర్ రామలక్ష్మి, ఇతర మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## "గండికోట"కు ప్రశంసా పత్రం...




**బుచ్చిరెడ్డిపాలెం నవంబర్ 4 ( ప్రజా జ్యోతి )** మూడు దశాబ్దాలుగా తెలుగు సాహితీ రంగంలో అలుపెరగని కృషి, పద్య, గద్య పోటీలతో వేలాది విద్యార్థులకు భాషా మధురిమలను పంచుతున్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు,సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ఆచార్య నన్నయ యూనివర్సిటీ మరియు ఉన్నత్ భారత్ అభియాన్ నిర్వహించిన జాతీయ సదస్సులో "తెలుగు సాహిత్యం- భాషా బోధన మనోవికాసం" అను అంశంపై జాతీయ సదస్సులో పరిశోధనా పత్రం అందజేసి అభినందనలు అందుకున్నారు. ఆచార్య నన్నయ విశ్వవిద్యాలయం అందజేసిన ప్రశంసా పత్రాన్ని నెల్లూరు పుర మందిరంలో కవి కోకిల దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి ట్రస్ట్ మరియు శ్రీమతి పొణకా కనకమ్మ ఆశయ సాధన సమితి సంస్మరణ సభలో మంగళవారం దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి ఉపాధ్యక్షులు కొండా లక్ష్మీకాంతరెడ్డి, కోశాధికారి చలంచర్ల భాస్కర్ రెడ్డి తదితరులు ఆయనకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు, యువతకు తెలుగు భాష పట్ల మమకారం, గ్రంథాలయ పుస్తక సహకారం అందిస్తున్నారని, వారి కృషికి గుర్తింపుగా దక్కిన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు విజ్ఞాన సమితి ట్రస్ట్ అధ్యక్షుడు బి. సురేంద్రనాధరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎ. జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ ఆదివారం త్రినాథ క్షేత్రం వద్ద మహా అన్నదానం

- పాత కుంకాం నుండి త్రినాథ క్షేత్రం వరకు పాదయాత్ర
- పాల్గొనున్న స్వాములు ,భవానీలు ,ప్రజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తండ్యాం గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన మూడు చెట్లు వద్ద జ్యోతి స్వామి ఆధ్వర్యంలో త్రినాథ క్షేత్రం వరకు ఆదివారం నాడు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వీటితో పాటు పాత కుంకాం నుండి త్రినాథ క్షేత్రం వరకు స్వాములు , భవానీలు , నగర సంకీర్తన స్వాములు ,పాత కుంకాం ప్రజలు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావునా ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జ్యోతి స్వామి పిలుపునిచ్చారు.

## ముస్తాబవుతున్న 50 పడకల ఆసుపత్రి



**ఆళ్లగడ్డ నవంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ తీసుకొని 50 పడకల ఆసుపత్రి అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయల మేర నిధులు మంజూరు చేయించడంతో ఆసుపత్రి అభివృద్ధి పనులను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చేపట్టారు. నూతన హంగులతో భవన నిర్మాణం త్వరలోనే ప్రారంభం జరగనుంది.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు




**శిరివెళ్ల నవంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు ఉమ్మడి కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళ విద్యార్థిని విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద రాజు తెలియజేశారు.అండర్ 17 అండర్ 17 విభాగంలో పదవ తరగతి చదువుతున్న రిహాన్ అలీ అక్రమ్ 9వ తరగతి విద్యార్థులు రహంతుల్లా విశ్వనాథ్ సనావుల్లా హెప్సీబా రిజ్వాన్ సన్నీ అండర్ 14 విభాగంలో అఫీఫా ఖాసింబి లో ఎంపికైనారు వీరు నవంబర్ 3,4,5 తేదీలలో విజయవాడ కేంద్రంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్షావలి తెలియజేశారు. అధ్యాపక బృందం ప్రేమ్ కుమార్ రాంభూపాల్ రెడ్డి రబ్బాని అభినందించారు.

## విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎమ్మెల్యే బీవి



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ కృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లోని యజ్ఞంలో 4వ రోజు ఘనంగా నిర్వహిస్తున్న హనుమాత్ సహిత సుబ్రహ్మణ్య హోమములు, చండీ హోమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపనంద స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## రాజుపాలెం పంచాయతీ అభివృద్ధిపై సమావేశం నిర్వహించిన ఎంపీడీవో మల్లేశ్వరి



**బద్వేల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు మండలం రాజుపాలెం గ్రామ పంచాయతీ ఆదర్శ గ్రామ పంచాయతీగా ఎన్నిక కాబడిన సందర్భంగా మండల అభివృద్ధి అధికారి డి మల్లేశ్వరి పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమందు ఆదర్శ గ్రామ పంచాయతీకి కావలసిన అభివృద్ధి పనులపై, మెరుగైన సేవలను ప్రజలకు అందించగలగాలని గ్రామస్థాయిలో చెత్త నుండి పంచాయతీకి సంపద చేకూరే విధంగా కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, ఈ కేంద్రం స్థానిక శిక్షణ కేంద్రంగా రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. పంచాయతీలోని విద్య, వైద్యం, విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం,ఉపాధి హామీ పనులు మరియు చెట్ల పంపకం మొదలగు అంశాలపై ప్రజాప్రతినిధులతో మరియు సచివాలయ సిబ్బందితో చర్చించారు. ఈ సమావేశంలో రాజుపాలెం సర్పంచ్, ఎంపీటీసీ, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ యంత్రాల గోడౌన్లను పరిశీలించిన గుమ్మనూరు నారాయణ స్వామి

వృధాగా ఉన్న యంత్రాలను మరమ్మత్తులు చేయించండి



**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన సమస్య అయిన అపరి శుభ్రత గల కారణాలు తెలుసు కోవడానికి గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మంగళవారం మున్సిపాలిటీ యంత్రాలు గోడౌన్లను పరిశీలించారు. సమస్య పరిష్కారానికి వృధాగా ఉన్న యంత్రాల వినియోగంలోనికి తీసుకురావడానికి రిపేరింగ్ వంటి వాటిపై తక్షణమే చర్య లు తీసుకోని రిపేరు చేయించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అనంతరం సానిటరీ సిబ్బందికి గ్యాంగ్ వర్క్ సరిగ్గా నిర్వహిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ 23వ వార్డు ఇంచార్జ్ హనుమంతు,చిట్టి, శీన మరియు మునిసిపల్ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి








**తాళ్లపూడి, నవంబర్4,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం రైతు భరోసా నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు. ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతులకు చిరిగిపోయిన ధాన్యం సంచులు అందించారని, అలాగే సమయానికి ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో జమ అవ్వ క రైతుల అనేక ఇబ్బందులు పడ్డారన్నారుకూటమి ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడకూడదని ఆలోచనతో పంట కోసిన వెంటనే నేరుగా రైతు ఇష్టం వచ్చిన మిల్లుకి ధాన్యాన్ని తరలించే అవకాశం ఉందన్నారు .కాబట్టి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ధాన్యం తరలించిన 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ అవుతుందని అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించే పోస్టర్ను ఆవిష్కరించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం లారీ కు జెండా ఊపి మిల్లుకు తరలించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య , వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారిణి ఏవో రుచిత, తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల.శ్రీనివాస్,నామన.పరమేశ్వరరావు,ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా. కొండబాబు, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు జీ.వి. ప్రసాద్,పోచవరం సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్,టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా. దుర్గా ప్రసాద్, రేకపల్లి ముత్యాలరావు, కొప్పాక. కోట్నీస్, ఇందుగుల .రామకృష్ణ, అంబటి. కృష్ణ,తైలం. బాబ్జి,కోడి.శంకరం,బోడపాటి.గంగరాజు వ్యవసాయ శాఖ విఏఏలు, సచివాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు

# అన్నింటా విఫలమైన కూటమి ప్రభుత్వం







- మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేస్తే ఉపేక్షించేది లేదు
- కూటమి పాలనలో పేదవాడికి దూరమైన వైద్య విద్య : వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్
- చంద్రబాబు తీసుకుంటున్న వైద్య ,విద్య విధానాలను ఎండగడతాం
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి : జెడ్పీటీసీ లోలుగు కాంతారావు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** బూటకపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం సామాన్య , పేద ,మధ్య తరగతి వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాల ప్రవేటీ కరణను వ్యతిరేకిస్తూ పొందూరు మండల కేంద్రంలో వైసీపీ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి హయంలో నిర్మాణం మొదలు పెట్టిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. కూటమి పాలనలో పేదవాడికి వైద్య విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. సుదీర్ఘకాలం పాటు రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పడం కాదని రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాలను అయినా ప్రభుత్వ పరంగా తీసుకువచ్చావా అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్య శాఖను ప్రవేట్ కు అప్పగించడం హేయనీయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లోలుగు కాంతారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రవేట్ కు దారాదత్తం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ దుర్మార్గాన్ని వైసీపీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వైసీపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , గోకర్ణ పల్లి సర్పంచ్ ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ , వండాన సూరపు నాయుడు , కిలాన సూర్యారావు , తమ్మినేని మురళీ , గురుగుబెల్లి మురళీ , గురుగుబెల్లి శేఖర్ , బొడ్డేపల్లి రమణ , బొడ్డేపల్లి ప్రసాద్ , గురుగుబెల్లి శ్రీరామ మూర్తి , కూన అన్నం నాయుడు , బొడ్డేపల్లి గంగాధర్ , మొదలవలస పాపారావు , పోలయ్య , రాయిపిల్లి శ్రీను , మజ్జి గోపాల కృష్ణ , కెల్లా సురేష్ ,వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగి రమేష్ అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి



**గుంతకల్లు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్టును గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మంగళ వారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ కూటమి ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూ ర్వకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై కక్ష సాధింపుతో రెడ్ బుక్ రాజ్యాం గాన్ని తీసుకొని వచ్చి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని ఆలోచనల తో ఇలాంటి నీచమైన దిగజారుడు రాజకీయం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తం గా కల్తీ మద్యం ఏరులైపాడుతున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారని,ఎక్కడ చూసినా కూటమి నాయకులు కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తూ ఉన్నారన్నారు. కూటమి నాయకులు మద్యం కుటీర పరిశ్రమలు లాగా తయారుచేసి పట్టుబడిన వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా సంబంధంలేని మా పార్టీ నాయకుడు జోగి రమేష్ లాంటి వారి పైన అక్రమ కేసులు పెట్టడం దారుణం అన్నారు.మీరు ఎన్ని కేసులు పెట్టినా వాటిని ఎదుర్కోవడా నికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని వీటన్నిటిని రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.కాశీబుగ్గ పుణ్యక్షేత్రంలో జరిగిన తొక్కిసేలాటలో చనిపోయిన విషయాన్ని రాష్ట్ర ప్రజల నుండి మళ్లించడం కోసమే జోగి రమేష్ పైన అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి డైవర్షన్ పాలిటిక్స్ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని తెలిపారు. సనాతన ధర్మం అని చెప్పు కొని తిరిగేటువంటి పవన్ కళ్యాణ్ సినిమాలకే పరిమిత మైనాడని ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం పట్టించుకోవటం లేదని అన్నారు.ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తుఫాన్ లాంటి విపత్తులో వచ్చినప్పటికీ ప్రజల మధ్యకు వెళ్లి వారి యోగక్షే మాలు తెలుసుకొని వారికి కావలసినటువంటి సదుపా యాలు కల్పించారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, రైతు బీమా,ఇన్సూరెన్స్ గిట్టుబాటు ధర లాంటివి ఊసే లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి డైవర్షన్ పాలిటిక్స్ మీద పెట్టిన దృష్టి ప్రజలకు సేవ చేయడంలో ఎన్నికల్లో ఇచ్చిన టువంటి హామీలు నెరవేర్చ డంలో శ్రద్ధ పెట్టాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు,కో ఆప్షన్ మేంబర్లు,అనుబంధ విభాగాల పట్టణ, నియోజవర్గాల అధ్య క్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29 లక్షల 30వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ గారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పత్తికొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 38 మంది లబ్దిదారులకు 29 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ , ముఖ్యమంత్రి చంద్రబాబుకు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## పోతులూర్పు గ్రామంలో మురళిరాజు పర్యటన

శ్రీమంతుల అర్జునుడు ని పలకరించిన మురళిరాజు

ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్న మురళిరాజు




**కాకినాడ జిల్లా నవంబర్ 04 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం పోతులూర్పు గ్రామంలో శ్రీమంతుల అర్జునుడు ఇటివల కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి అర్జునుడు ని పలకరించి వారి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్ధిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూర్పు సర్పంచ్ బొండి రాంబాబు , శెట్టి సత్తిబాబు ,ఎంపీటీసీ ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు ,చింతలూరు ఎంపీటీసీ కిషోర్ ,మాజీ వైస్ సర్పంచ్ పంచాది చంటిబాబు , చెక్కపల్లి నాగేశ్వరరావు ,ఎలుగుబంటి బాబ్జి ,చెక్కపల్లి బుజ్జిబాబు ,పదివేల రాజరమోహన్ ,బొండి బాజ్జి ,డక్కమద్దు ఏసుబాబు ,ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,నల్ల వెంకటేష్ , శ్రీమంతుల వారి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెంకన్నబాబు తిరునాళ్లకు పోలీసుల పటిష్ట బందోబస్తు



**తాళ్లపూడి,నవంబర్4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో వేంచేసియున్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ సభ్యులు తిరణాలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ తిరుణాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఎస్సైటి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు తిరణాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మరియు గొడవలుట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పటిష్టంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. బందోబస్తుకు వచ్చిన ప్రత్యేక బలగాలకు ఎస్సై రామకృష్ణ పలు సూచనలు చేశారు అంతేకాకుండా ఈ ప్రాంతమంతా డ్రోన్ నిఘా నీడలో ఉంటుందని తెలిపారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ సంపర సుధాకర శ్రీ వినాయక్ వర్మ

చెల్లంగిలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సుధాకర్ శ్రీ వినాయక్ వర్మను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ ప్రైవేట్ సంపరాస్ ఏసియా లిమిటెడ్ అధినేత సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూసంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 40 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మించారని, చిల్లంగి గుబ్బలమ్మ గుడికి 10 లక్షల రూపాయలతో వెండి కిరీటం చేయించారని చిల్లంగి అష్టలక్ష్మి గుడికి ప్రతిష్ట నిమిత్తం పదిమంది అమ్మవార్లకు 12 లక్షల రూపాయలతో బంగారు మంగళసూత్రములు చేయించారని హైదరాబాద్ లో స్థిరపడి ప్రపంచవ్యాప్తంగా కన్స్ట్రక్షన్, బిల్డర్స్ వ్యాపారాలు నిర్వహిస్తూ పుట్టిన ఊరికి సేవ చేయాలని చల్లంగి గ్రామానికి దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాళ్ళ వెంకటేష్, నీలగిరి కాశీ , రామకృష్ణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో కన్నుల పండుగగా కోటి దీపోత్సవం,

సహస్ర లింగార్చన

కోటి దిపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ




**కాకినాడ జిల్లా నవంబర్ 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకుని కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో గురుభవాని పత్రి రమణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.వేద పండితులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో అంబటి రాంబాబు,వెలుగుల నాని,పత్రి రమణ తదితర దంపతులచే మహాశివునికి మండపారాధనతో ప్రారంభించి వివిధ రకాల ప్రత్యేక పూజలు చేసి కార్తీక దామోదరుడికి అభిషేకాలు చేశారు.కోటి దీపోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి మొదటి దీపాన్ని వెలిగించారు.ఈ కార్యక్రమాన్ని తలపెట్టి విజయవంతంగా పూర్తిచేసిన నిర్వాహకులకి యువ నాయకులు అంబటి బుజ్జి, వెలుగుల నాని,గొడే హరీష్,గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ,స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి తాతాజీ,గానాల గంగాధర్,అప్పలరాజు

# 2025 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ విజయోత్సవ ర్యాలీ






తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దలలో విజయోత్సవ ర్యాలీ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్ మాట్లాడుతూ 2025 అమ్మాయిలు విశ్వ విజేతగా భారత్.. ఫైనల్‌లో సౌతాఫ్రికాపై ఘన విజయం14 ఏళ్లుగా భారత పురుషుల జట్టు చేయలేనిది, అమ్మాయిలు చేసి చూపించారు! ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ని భారత జట్టు కైవసం చేసుకుని, విశ్వ విజేతగా అవతరించింది. సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత విజయం అందుకుని, ఫైనల్ చేరిన భారత జట్టు.. ఆఖరి ఆటలోనూ టాప్ క్లాస్ పర్ఫామెన్స్ చూపించింది. టాస్ ఓడడం కూడా టీమిండియాకి కలిసి రావడంతో పరుగుల తేడాతో గెలిచి, ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ని కైవసం చేసుకుంది స్టార్ యంగ్ సెన్సేషన్ షెఫాలీ వర్మతో పాటు స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఇద్దరూ కూడా అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో దుమ్ము రేపి… టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. మరోసారి సౌతాఫ్రికా జట్టు, ఐసీసీ టోర్నీకి అత్యంత చేరువగా వచ్చినా, టైటిల్‌ని మాత్రం గెలవలేకపోయింది. 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత పురుషుల జట్టు, సౌతాఫ్రికా పురుషుల జట్టుని ఓడించి టైటిల్ గెలిస్తే, 2025 వన్డే వరల్డ్ కప్‌లో భారత మహిళా జట్టు, సౌతాఫ్రికా మహిళా జట్టుపై గెలిచి… ట్రోఫీ కైవసం చేసుకుంది.. 299 పరుగుల లక్ష్యఛేదనలో సౌతాఫ్రికా జట్టు 45.3 ఓవర్లు ఆడి 246 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 52 పరుగుల తేడాతో భారత్ గెలిచింది అని ఆయన అన్నారు, ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్, ఉపాధ్యాయులు శీను, గంగా, ఆలీ, సుధాకర్, రాము, రంగా, సుంకన్న, నారాయణ, చాంద్, భీమేశ్వర, సౌభాగ్య, నూర్జహాన్, నాయుడు, పాల్గొన్నారు

# క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయం

**కార్పొరేట్ విద్యాసంస్థల్లో క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు బొల్లవరం రామాంజనేయులు వ్యాఖ్యానించారు.**





**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 04 కర్నూలు** నగరంలోని జొహరాపురం రోడ్డు లో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటుచేసిన నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్పొరేట్ స్కూల్లో ఇటీవల క్రీడల సాధనకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకరిస్తున్న విద్యాసంస్థల అధినేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను శారీరక కదలికలు గల క్రీడల వైపు మళ్ళించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన పిలుపునిచ్చారు.పాఠశాల అంతర్గత పోటీల ప్రాథమిక దశ నుంచి క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. అంతకుముందు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గౌరవ వందనం చేశారు.అలాగే కోలాట నృత్య ప్రదర్శనతో ఘనంగా స్వాగతం చెప్పారు.శాంతికి చిహ్నంగా పావురాలనే ఎగురవేసి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం రామాంజనేయులు రిబ్బన్ కట్ చేసి త్రో బాల్ పోటీలను సర్విస్తో ప్రారంభం చేశారు.కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల క్లస్టర్ ఇన్చార్జి ఎం శ్రీనివాసులు రెడ్డి,కిడ్స్ ఇన్చార్జీలు జై బా ప్రియాంక,ఏవో తిమ్మారెడ్డి ఫిజికల్ డైరెక్టర్లు సురేష్ మహేష్ తో పాటు కోర్టు షబ్బీర్ హుస్సేన్, ఫంక్షన్ కోఆర్డినేటర్లు తన్వీర్, ఆదిత్రి తో పాటు వ్యవహరించారు.

# పాఠశాల స్థాయిలో నైపుణ్య పోటీలు




**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 04** గూడూరు మండలంలో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ జూలకల్లు విలేజ్ గూడూరు మండలం కర్నూల్ డిస్టిక్ సమగ్ర శిక్ష ఆదేశానుసారం పాఠశాల ఒకేషనల్ విద్య ఆధ్వర్యంలో ఐటి-ఐటిఈఎస్ బ్యూటీ వెల్నెస్ కోర్సులో స్కిల్ కాంపిటీషన్స్ నిర్వహించడమైనది. ఈ స్కిల్ కాంపిటీషన్స్ కు 9వ మరియు 12వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శించడం జరిగింది.ఈ నైపుణ్య పోటీలకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ హెచ్ దిల్షాద్ గారు హాజరై విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 7వ తేదీన జిల్లా స్థాయిలో తమ ప్రదర్శనలను ప్రదర్శించి అక్కడ గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించడానికి వెళ్తారని తెలియజేశారు.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరినీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జడ్జ్ గా స్కూలు ప్రిన్సిపాల్ హెచ్ దిల్షాద్ మేడం గారు హాజరై విద్యార్థులు ప్రదర్శించడం వంటి ప్రదర్శనలు పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమం మొత్తాన్ని స్కూల్ ఒకేషనల్ ఉపాధ్యాయులు పి. హర్షద్ మరియు ఎం.మంజుల పర్యవేక్షించారు.

# సైన్స్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన శంకరాచార్య హైస్కూల్ విద్యార్థులు



**దువ్వూరు, నవంబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో గుడిపాడు గ్రామంలోని శ్రీ శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు మొదటి మరియు రెండవ స్థానాలను సంపాదించారు. మొదటి స్థానంలో నిలిచిన గ్రూప్ విద్యార్థులు పిచ్చోళ్ళ ఫణీంద్ర గుడిపాడు, కుప్పన్నగారి సుచరిత భీమునిపాడు, తులబండి రూపేష్ సంజీవరెడ్డి పల్లె, రెండవ స్థానంలో నిలిచిన గ్రూపు విద్యార్థులు ఆవుల నిఖిల్ కుమార్ రెడ్డి నాగాయపల్లె, నారుపల్లె చేతన్ కుమార్ రెడ్డి నాగాయ పల్లె, వరికోటి మేఘనా రెడ్డి గుడిపాడు, మొదటి గ్రూపు విద్యార్థులు ఈనెల 23వ తేదీన కడపలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన మరియు రెండో స్థానం సాధించిన విద్యార్థులను ఎస్ఎల్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్న దుర్గన్న ముమెంటోలు సర్టిఫికెట్లు మెడల్స్ తో సత్కరించడం జరిగింది.అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను అభినందించడం జరిగిందనీ కరస్పాండెంట్ మూల రామ్మోహన్ రెడ్డి,హెడ్ మాస్టర్ బడుగు ప్రతాప్ యాదవ్ తెలిపారు.

## పెరవలి శ్రీ రంగనాథస్వామి హుండీ లెక్కింపు...

**హుండీ ఆదాయం 11లక్షల 13వేలు**



**ప్రజా జ్యోతి మద్దికేర** మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథస్వామి హుండీ ఆదాయం రూ.11,13,349 వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రెబ్బ వీరయ్య మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏడు నెలలకు హుండి లెక్కింపును నిర్వహించారు. భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం డబ్బులు రూ.11,13,349 వచ్చిందన్నారు.గత ఏడాది ఏడు నెలల ద్వారా రూ.10,62,162 వచ్చిందని, ఈ సంవత్సరం రూ.51,189 ఎక్కువగా వచ్చిందన్నారు.హుండీ లెక్కింపులో ఆదోని డివిజన్ తనిఖీ అధికారి వెంకటేష్, పాలకమండలి చైర్మన్ పారా రవికుమార్, ముఖ్య అర్చకులు రంగస్వామి,పాలక మండల సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ న్యామతుల్లా .........



**చాగలమర్రి , నవంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామ మండల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-2 న్యామతుల్లా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులు, విద్యార్థుల హాజరుపట్టీ, ఉపాధ్యాయుల బోధన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడి అక్క చెల్లెమ్మల హక్కులకై జాతీయస్థాయి మరో పోరాటానికి సిద్ధమవుతోంది,

**సిఐటియు.డోన్**



**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 04 డోన్** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్న అంగన్వాడి అక్క,చెల్లెమ్మల హక్కుల సాధనకై అంగన్వాడి వర్కర్స్ పై పని భారానికి వ్యతిరేకంగా సిఐటియు మరో సుదీర్ఘ పోరాటానికి సిద్ధమవుతుందని సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్,మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబా రాణి తెలిపారు.మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన అంగన్వాడి వర్కర్స్ సమావేశంలో ఈనెల 17,18 తేదీలలో బేతంచర్ల లో జరుగు సిఐటియు జిల్లా మహాసభ లకు అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొనాలని సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సిఐటియు జాతీయ స్థాయిలో మరో పోరాటానికి సిద్ధమవుతుందని వారు తెలిపారు.జిల్లాలో అంగన్వాడీల సమస్యల పరిష్క

## పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి

**- ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** అన్నీ మాసాల్లో కల్లా అత్యంత పవిత్రమైనది కార్తీక మాసమని ,అటువంటి కార్తీకమాసంలో వచ్చే కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని మండల ప్రజలందరికీ,పొందూరు పంచాయతీ వాసులకు ,కూటమి నాయకులకు , కార్యకర్తలకు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు ,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రజలందరిపై ఆ పరమశివుని అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ,ప్రజలందరిలో శాంతి , ప్రశాంతత ,ఆనందాన్ని పెంపొందించాలని , ప్రతీ ఒక్కరి జీవితం పౌర్ణమిలా ప్రకాశిస్తూ , సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.



## చైతూ సరసన సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ.. ఫస్ట్ లుక్ అదుర్స్!

తండేల్ మూవీ తర్వాత అక్కినేని హీరో నాగచైతన్య భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ మూవీ కోసం కార్తీక్ దండుతో ఆయన జతకట్టారు. చైతూ కెరీర్‌లో 24వ చిత్రంగా రానున్న ఈ సినిమాను ఎన్‌సీ24 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు. అడ్వంచరస్ మైథాలజీ చిత్రంగా రానున్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ అడ్వెంచరస్ మూవీలో దక్ష పాత్రలో మెప్పించనుంది. తాజాగా రిలీజైన పోస్టర్ చూస్తుంటే పురావస్తు శాఖలో శాస్త్రవేత్తగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం మూవీలోనూ ఐపీఎస్ ఆఫీసర్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఈ సారి మరో డిఫరెటంట్ రోల్‌తో అభిమానులను అలరించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

## బాలీవుడ్ అడల్ట్ కామెడీ 'మస్తీ 4' ట్రైలర్ విడుదల


బాలీవుడ్ అడల్ట్ కామెడీ ఫ్రాంచైజీ 'మస్తీ' నుంచి మరో కొత్త చిత్రం రాబోతుంది. బాలీవుడ్ హీరోలు రితేశ్ దేశ్‌ముఖ్, వివేక్ ఒబెరాయ్, ఆఫ్తాబ్ శివదాసాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మస్తీ 4'. ఈ సినిమాకు మిలన్ జవేరి దర్శకత్వం వహిస్తుండగా.. శ్రేయ శర్మ, రూహి సింగ్, ఎల్నాజ్ నోరౌజి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.






## సుధీర్ బాబుకి జటిలమైన పరీక్ష

ఈ వారం విడుదలవుతున్న వాటిలో బడ్జెట్ పరంగా పెద్ద సినిమా జటాధరనే. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ హారర్ కం డివోషనల్ డ్రామా కోసం బాలీవుడ్ నిర్మాతలు గట్టిగానే ఖర్చు పెట్టారు. ప్యాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇటీవలే జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుధీర్ బాబు మనసు విప్పి మాట్లాడిన నిజాలు మూవీ లవర్స్ ని ఆకట్టుకున్నాయి. లేనిపోని భేషజాలు హీరోయిజం చూపించకుండా ఉన్నది ఉన్నట్టు చెప్పేసి తను ఎంత కష్టపడింది చెప్పుకొచ్చాడు. అయితే జటాధరకు బయట పెద్దగా బజ్ లేదు. ట్రైలర్ విజువల్స్ బాగానే ఉన్నా జనాలకు పూర్తి స్థాయిలో రీచ్ కాలేకపోయాయి. ఈ నేపథ్యంలో దీని మీద బోలెడు ఆశలు పెట్టుకున్న సుధీర్ బాబుకి బాక్సాఫీస్ వద్ద జటిలమైన పరీక్షే ఎదురు కానుంది. ఎందుకంటే జటాధరా సోలోగా రావడం లేదు. కాంపిటీషన్ లో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ ఉంది. దీని మీద హీరోయిన్ ఇమేజ్, జానర్ ఎఫెక్ట్ వల్ల ఓ మోస్తరు బజ్ ఉంది. విష్ణు విశాల్ డబ్బింగ్ మూవీ ఆర్యన్ మీద హైప్ రావడం అనుమానమే. తిరువీర్ ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో కూడా హైప్ సమస్యతో ఇబ్బంది పడుతోంది. సో ఎలా చూసుకున్నా మాస్ ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయస్ అయ్యేందుకు జటాధరాకు అవకాశాలున్నాయి. కాకపోతే టాక్ పాజిటివ్ గా రావాల్సిన అవసరం చాలా ఉంది. ఇది కనక నెగ్గితే సుధీర్ బాబుకి మళ్ళీ మార్కెట్ ఓపెనవుతుంది. గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి. హరోంహర ఒకటే కొంచెం పర్వాలేదనిపించుకుంది కానీ మరీ అద్భుతాలేం చేయలేదు. సో జటాధరా సక్సెస్ అయితే తిరిగి అవకాశాలు ఊపందుకుంటాయి.




## తొలి మెరుపు ఏంటో మరి? దుల్కర్ సల్మాన్ కాంత నుంచి కొత్త పోస్టర్

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది మరికొద్దిసేపట్లో క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## విజయ్‌తో ఎంగేజ్‌మెంట్.. టాక్ షోలో దొరికిపోయిన రష్మిక!



ఈ ఏడాది వరుస సినిమాలతో దూసుకెళ్తోన్న బ్యూటీ రష్మిక మందన్నా. ఇప్పటికే ఛావాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన ఈ బ్యూటీ.. ఇటీవలే థామా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం రష్మిక నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ. ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలో సందడి చేయనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ ప్రమోషన్లలో భాగంగా రష్మిక తాజాగా టాలీవుడ్ టాక్ షోకు హాజరైంది. నటుడు జగపతిబాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము..నిశ్చయమ్మురా టాక్ షోలో సందడి చేసింది. ఈ షోలో పాల్గొన్న రష్మిక చేతికి రెండు ఉంగరాలు కనిపించడంతో అందరి దృష్టి వాటిపై పడింది. ఈ సందర్భంగా రష్మికను జగపతిబాబు సరదాగా ఆటపట్టించారు. దళపతి విజయ్, విజయ్ సేతుపతి, విజయ్ దేవరకొండతో ఫ్రెండ్‌షిప్, విజయ్ సేతుపతి ఫ్యాన్, దళపతి విజయ్‌కి ఆల్ టైమ్ ఫ్యాన్ ఇలా విజయాన్ని సొంతం చేసేసుకున్నావా? అంటూ ఫన్నీగా మాట్లాడారు. ఆ తర్వాత చేతికి ఉన్న రింగ్స్‌ను సెంటిమెంట్‌తోనే పెట్టుకున్నావా అని జగపతిబాబు అడిగారు. దీనికి రష్మిక మాట్లాడుతూ.. అవీ చాలా ఇంపార్టెంట్ అని ముద్దుగుమ్మ చెప్పేసింది. వాటిలో ఒక రింగ్ ఫేవరేట్ అయి ఉంటుంది.. దానికి ఓ హిస్టరీ కూడా ఉంటుందని జగపతి నవ్వుతూ అన్నారు. దీనిపై ఆడియన్స్ ఏదో గోల చేస్తున్నారు.. అదేంటో కనుక్కోండని రష్మికతో చెప్పగా.. అది తాను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నానంటూ సంతోషం వ్యక్తం చేసింది. అయితే గతనెలలో రష్మిక- విజయ్ దేవరకొండకు ఎంగేజ్‌మెంట్ జరిగిందని వార్తలొచ్చాయి. కానీ ఈ విషయాన్ని ఎవరూ కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీంతో టాలీవుడ్ ప్రియులతో పాటు అభిమానుల్లోనూ సస్పెన్స్ నెలకొంది. ఇటీవల తరచుగా రష్మిక చేతికి ప్రత్యేక రింగ్ కనిపించడంతో నిశ్చితార్థం జరిగినట్లు ఫ్యాన్స్ ఫుల్‌గా ఫిక్సయిపోయారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com